

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 1-6-2025 పేజీలు: 19


రౌడీ షీటర్ చేతిలో యువకుని

# దారుణ హత్య.!

- నగరంలో రెచ్చిపోతున్న రౌడీషీటర్లు
- తాజాగా నగరంలో మరో హత్య
- పాత కక్షల నేపథ్యంలో ఒకరిని హత్య చేసిన కీలక రౌడీషీటర్
- రౌడీ షీటర్ నిఘాపై వన్ టౌన్ పోలీసుల అట్టర్ ఫ్లాప్



హత్యకు గురైన యువకుడు



హత్య చేసిన రౌడీషీటర్

(మేజర్ న్యూస్, విశాఖ క్రైం)

ప్రశాంత విశాఖ నగరం నెత్తుటి మరకలతో ఎర్రబడుతోంది. వరుస నేరాలతో ఉలిక్కి పడుతోంది. తరచూ లైంగికదాడులు, హత్యలు, దొంగతనాలు, దాడుల భయం నీడలా వెంటాడుతోంది. సిటీ ఆఫ్ డెస్టినీగా పిలుచుకునే సుందర విశాఖ నగరంలో రోజూ ఏదో ఒక నేర నమోదుతో ప్రజల్లో కలవరం మొదలైంది. కూటమి పాలనలో అరాచక శక్తులకు, అడ్డాగా మారిందనే ఆందోళన అందరిలోనూ కనిపిస్తోంది. ఒక విషాదం తర్వాత మరొకటి జరుగుతుండటంతో నగరంలో ఏం జరుగుతుందోనన్న భయం అందరిలోనూ (తరువాయి 2వ పేజీలో)

# డీసీఐలో చమురు దొంగలు!



- ఆదాయంలో 80 శాతం ఆయిల్ కోసమేనంటూ బిల్లులు
- దీంతో నష్టాల బాటలో డీసీఐ
- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కి చమురు బిల్లులు చెల్లిస్తున్న డీసీఐ
- బిల్లుల్లో 20 శాతం వరకూ అధికారుల సొంత ఖాతాల్లోకి
- డ్రెడ్జర్లు మరమ్మతుల్లో ఉన్నా బిల్లులు జమ చేస్తున్న వైనం
- పట్టించుకోని పోర్టు, డీసీఐ ఉన్నతాధికారులు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

నష్టాల ఊబి నుంచి ఇప్పుడిప్పుడే బయపడుతున్న డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌ను కొందరు అధికారులు, ఉద్యోగులు ఊపిరి తీసేందుకు పూనుకుంటున్నారు. అన్నం పెడుతున్న సంస్థకు కన్నం వేస్తున్నట్లుగా వ్యవహరిస్తూ.. అందినకాడికి దోచుకొని మూటకట్టుకుంది. దీంతో పాటు.. షేర్ విలువపై లాభాలు కాకుండా.. నష్టాల్లోకి నెట్టేశారు. ఆర్డర్లు దండిగా వస్తున్నా.. కొందరు అధికారుల స్వలాభం కారణంగా.. నష్టాల్ని చవిచూడాల్సి వస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.




### ఆదాయమంతా ఐవోసీఎల్‌కే.!

ప్రస్తుతం డీసీఐకి 10 ప్రధానమైన డ్రెడ్జర్లున్నాయి. డ్రెడ్జింగ్‌లో ఉన్నప్పుడు ఒక రోజుకు 10 వేల నుంచి 20 వేల లీటర్ల వరకూ డీజిల్ వినియోగమవుతుంటుంది. ఈ చమురుని సరఫరా చేసేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐవోసీఎల్)తో ఒప్పందం చేసుకున్నారు. డ్రెడ్జర్ పనిలో ఉన్నప్పుడు రెండు ఇంజిన్లు ఆన్ చేస్తారు. అందుకే ఈ మేర డీజిల్ వినియోగమవుతుంటుంది. తవ్వకాలు జరగని సమయంలో కేవలం ఒకే ఒక ఇంజిన్ ఆన్ చెయ్యాల్సి ఉంటుంది. కానీ.. ఐవోసీఎల్‌కు ఆదాయాన్ని పెంచేందుకు రెండు ఇంజిన్లనీ ఆన్ చేసేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగా చమురు బిల్లులు తడిసి మోపెడవుతున్నాయి. డ్రెడ్జింగ్ చేస్తే వచ్చే ఆదాయంలో 80 శాతం వరకూ ఐవోసీఎల్‌కే చెల్లింపులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. (తరువాయి 2వ పేజీలో)

జన భాగస్వామ్యం, రవాణా వసతిపై

# ప్రధాన దృష్టి సారించాలి

నోడల్ అధికారి ఎ.మల్లికార్జున



**విశాఖపట్నం, మే 31, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ప్రజలు భాగస్వామ్యమయ్యేలా పక్కా చర్యలు చేపట్టాలని, ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్, యోగా ఉత్సవాల మొబలైజేషన్, ట్రాన్స్ పోర్టు నోడల్ అధికారి డా. ఎ. మల్లికార్జున జిల్లా అధికారులకు సూచించారు. ఏర్పాట్లను పర్యవేక్షించే నిమిత్తం శనివారం జిల్లాకు విచ్చేసిన ఆయన కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ (తరువాయి 2వ పేజీలో)

రైతులకు ఫారం ఫండ్స్ ఏర్పాటుపై

# అవగాహన కల్పించండి

ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణరావు



**నరసన్నపేట, మే 31మేజర్ న్యూస్ :** రైతులకు ఫారం ఫండ్ యొక్క ప్రాధాన్యతను తెలియజేయాలని వీటి ద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకునేందుకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణరావు అన్నారు. శనివారం నరసన్నపేట మండలం చిన్న బొరిగివలస పంచాయతీలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రహదారి పనులను ఆయన పరిశీలించారు. (తరువాయి 2వ పేజీలో)

# టీడీపీ మహానాడు ఒక ఫార్స్: బొత్స



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** కడపలో టీడీపీ అట్టహాసంగా నిర్వహించిన మహానాడు ఒక ఫార్స్‌లా ముగిసిందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చేసిన మోసంను, ఏడాది పాలన తరువాత మరోసారి ఈ మహానాడు ద్వారా మోసం చేసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. మహానాడు ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు అధికార పార్టీగా (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## దారుణ హత్య

నెలకొంది. ఉమ్మడి విశాఖ జిల్లాలోనే హోం మంత్రి ఉన్నా మహిళల భద్రత గాల్లో దీపంలా మారిపోయింది. శాంతి భద్రతలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.తాజాగా నగరంలో మరో హత్య ఘటన చోటుచేసుకుని నగరవాసులను కలవర పెట్టింది.

**తాజాగా నగరంలో మరో హత్య ?:** పాత కక్షల నేపథ్యంలో విశాఖపట్నంలో ఓ రౌడీ షీటర్ బరితెగించి ఒక యువకుడిని హత్య చేశాడు.హత్య చేసి తనకేమీ తెలియనట్లు ఆ ప్రాంతం నుంచి నెమ్మదిగా జారుకున్నాడు. తీవ్ర గాయాలతో విషమ పరిస్థితుల్లో ఉన్న ఆ యువకుడిని అతని స్నేహితులు హుటాహుటిన ప్రథమ కోసం కేజీహెచ్ కి తరలించారు. చికిత్స పొందుతూ ఆ యువకుడు రెండు రోజుల తర్వాత మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి సదరు నిందితుడు రౌడీ షీటర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. పోలీసు విచారణలో పాత కక్షలు నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు వెల్లడయింది.అయితే అన్ని కేసుల్లో ఉన్న రౌడీషీటర్‌పై నిఘా లేకపోవడంతో వన్ టౌన్ పోలీసుల నిఘా తీరు ఎలా ఉందో తెలుస్తోంది!ఈ స్టేషన్ పై సీపీ సరైన దృష్టి సరించకపోవడం తో ఇక్కడ అధికారుల విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే చెప్పాలి..!

**అసలేం జరిగింది ?:** మృతుడు కుటుంబ సభ్యులు స్నేహితులు తెలియజేసిన వివరాల ప్రకారం..గురువారం 29 రాత్రి 9:30 గంటల ప్రాంతంలో నగరంలోని వన్ టౌన్ ఏరియాలో ఉన్న ఏవీఎన్ కళాశాల సచివాలయం వెనుక ఉన్న జీవీఎంసీ భవనంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. శుక్రవారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో మృతుని కుటుంబ సభ్యులు లోతేటి చిట్టి రాజు,మాధవరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంగల్రావ్ పేట, గోడారిగోతుల ప్రాంతంలో తాను కూలీగా పని చేస్తున్నట్లు ఫిర్యాదు దారుడు నివేదించాడు. తన కుమారుడు లోరతేటి హేమంత్ కుమార్ (24) ఇంటర్మీడియట్ మించిన పూర్తి చేసాడని చెడు అలవాట్లతో సావాసం చేసాడని,ఈ క్రమంలో అతను పలు దొంగతనం కేసులలో కూడా పాల్గొన్నట్లు వెల్లడించారు. ఈ కారణంగా మృతుడు వన్ టౌన్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో అనుమానుతుడు షీట్ ను కలిగి ఉన్నాడని చెప్పారు.మే 29న రాత్రి అతని కుమారుడు అలాగే శ్రీరామ్ పవన్ అనే వ్యక్తులు పైన పేర్కొన్న స్థలానికి వెళ్లారు. ఆ సమయంలో మృతుడు మద్యం సేవించినట్లు తెలుస్తుంది.వాటర్ గ్లాస్ వాటర్ బాటిల్ కోసం మరో మిత్రుడు పవన్ అక్కడి నుంచి దుకాణానికి వెళ్ళాడు.పవన్ తిరిగి వచ్చేసరికి అప్పుడు వరకు అక్కడే ఉన్న వ్యక్తి ప్రమాదవశాస్తూ టెర్రాస్ నుండి గాయాలతో కింద పడినట్లు గుర్తించాడు. హేమంత్ కుమార్ తల అలాగే కుడి దవడకు బాగా రక్తస్రావం అయినట్లు పవన్ గమనించాడు. వెంటనే పవన్ స్నేహితులు బొడ్డు అప్పల కొండ అలాగే యశ్వంత్ సహాయంతో అత్యవసర చికిత్స కోసం వెంటనే అతన్ని ఆటో ద్వారా కేజీహెచ్ కి తరలించారు. రెండు రోజులు పాటు కేజీహెచ్ లో అతనిని కాపాడేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేశారు. మే 30న సాయంత్రం నాలుగు గంటల సమయంలో అతను చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ వేగవంతం చేశారు.

**పాత కక్షల నేపథ్యంలో హత్య..?:** పాత కక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతి చెందిన వ్యక్తిపై రౌడీ షీటర్ ద్రోణి సతీష్ పగ పెంచుకున్నట్లు తెలుస్తుంది. గతంలో వీరిద్దరి మధ్య ఏవో ఇష్యూలు జరిగినట్టు సమాచారం. ఈ క్రమంలోనే హేమంత్ కుమార్ ను అంతం చేసేందుకు కుట్రపన్నాడు. కొన్నాళ్లుగా హేమంత్ కుమార్ ను ఈ రౌడీషీటర్ ఫాలో అవుతూ వస్తూ ఉన్నాడు. ఎట్టకేలకు అతను ఒంటరిగా దొరకడంతో ఇదే అదనగా భావించి రౌడీ షీటర్ సతీష్ కోపంతో హేమంత్ కుమార్ ను భవనం పైనుంచి కిందకు తోసి వేసినట్లు తెలుస్తుంది. బాధితుడు భవనం నుంచి కింద పడటంతో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందారని పోలీసులు చెబుతున్నారు.

**ఆ రౌడీ షీటర్ 20 కేసులకు పైగా కీలక నిందితుడు..!!:** రౌడీ షీటర్ ద్రోణి సతీష్ సుమారు 20 కేసులకు పైగా నిందితుడుగా ఉన్నట్లు తెలుస్తోంది! రౌడీ షీటర్ సతీష్ గతంలో ఎన్నో నేరాలకు పాల్పడ్డాడు. బెదిరింపులు, దౌర్జన్యాలు, కొట్లాటల కేసులలో అతను ముందు ఉన్నాడు. పోలీసులంటే భయం లేకుండా దర్జాగా నేరాలు చేస్తూ పోలీసులకు సవాల్ విసురుతున్నాడు. ప్రతిని కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన వన్టౌన్ పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిందితుడు అయిన రౌడీ షీటర్ సతీష్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

**రౌడీ షీటర్ల పై నిఘా ఎక్కడ ?:** రౌడీ షీటర్ల పై నిఘా ఎక్కడ అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నగరం మొత్తంలో వందలాదిగా ఉన్న రౌడీషీటర్ల పై పోలీస్ నిగా సరిగా లేకపోవడంతో వారు మరింతగా రెచ్చిపోయి ఎన్నో దారుణాలు ఒడిగడుతున్నారు. కొందరు రౌడీషీటర్లు పోలీసులతో పరిచయం చేసుకొని వారి ద్వారా తమకు కావాల్సిన సమాచారం సేకరించి, నేరాలకు తెగబడుతున్నారు. వరుస నేరాలు చేస్తూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. సిపి నగరంలో పలు పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న వ్యవహారాలపై సరిగా దృష్టి పెట్టకపోవడంతో అసలు ఏం జరుగుతుంది అనేది ఆయన వరకు వెళ్లడం లేదు.

**సీపీ చర్యలు తీసుకోవాలి:** సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ రౌడీ షీటర్ల పై దృష్టి సారించి వారు మరిన్ని నేరాలు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇప్పుడు నగరంలో రౌడీషీటర్లు గ్యాంగులుగా ఏర్పడి తమ హవా కొనసాగిస్తున్నారు. హడావిడి చేస్తున్నారు. పోలీసులు అంటే ఎటువంటి భయం బెరుకు లేకుండా వ్యవహరిస్తున్నారు. సమర్థవంతమైన పోలీసు అధికారులు నగరంలో లేకపోవడం వల్ల రౌడీ షీటర్ల ఆగడాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా సీపీ వీరిపై దృష్టి సారించి వీరి ఆగడాలను అరికట్టేందుకు సరైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## చమురు దొంగలు

రూ.10 కోట్లకు డ్రెడ్జింగ్‌కు ఒప్పందం కుదుర్చుకుంటే రూ.8 కోట్ల వరకూ చమురు బిల్లులకే చెల్లింపులు చేసేస్తున్నారు.

### డ్రెడ్జర్లు మరమ్మతుల్లో ఉంటే ఆయిల్ ఎలా.?

ఇటీవల తొలి త్రై మాసిక ఫలితాలు విడుదల చేసినప్పుడు నష్టాలకు కారణం 6 వరకూ డ్రెడ్జర్లు మరమ్మతులకు గురయ్యాయంటూ కుంటి సాకులు చెప్పారు. అయినా.. చమురు బిల్లులు మాత్రం.. తగ్గడం లేదు. మరమ్మతుల్లో ఉన్న డ్రెడ్జర్లు కూడా పనిలో ఉన్నప్పుడు ఎంత ఆయిల్ వినియోగిస్తుంటాయో.. అంతే వినియోగం జరిగిందంటూ బిల్లులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. రిపేర్లలో ఉన్న తవ్వోడలు చమరు ఎలా తాగేస్తున్నాయో తెలీదంటూ కొందరు అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఈ చమురు బిల్లులు చెల్లించేందుకు డబ్బులు లేక.. దాదాపు రూ.2 కోట్ల వరకూ ఐవోసీఎల్‌కు బకాయి పడినట్లు సమాచారం.

### అధికారుల హస్తం

డీసీఐ చమురు బిల్లులు వెనక కొందరు అధికారుల హస్తం ఉందని డీసీఐ ఉద్యోగులే ఆరోపిస్తున్నారు. కీలక స్థానంలో ఉన్న వ్యక్తితో పాటు గతంలో ఆరోపణలు ఎదుర్కొని సస్పెన్షన్‌కు గురైన అధికారికి చెందిన మరో కీలక వ్యక్తి కలిసి ఈ చమురు వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. 10 వేల లీటర్ల ఆయిల్ వినియోగం జరిగితే.. 15 వేల లీటర్లకు బిల్లులు పెట్టి.. వచ్చిన సొమ్మని పంచుకుంటున్నట్లు సమాచారం. ఈ విధంగా.. దాదాపు కోటిన్నరకు పైగా ఆయిల్ బిల్లులు దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాల్ని కప్పిపుచ్చేందుకు ఓ ఎంసీవో స్థాయి ఉద్యోగి ఢిల్లీలో మకాం వేస్తూ.. నిత్యం ఇక్కడ జరిగే వ్యవహారాల్ని బయటకు రానివ్వకుండా మేనేజ్ చేస్తున్నట్లు సమాచారం. ఎంసీవో చేయాల్సిన విధులకు మంగళం పాడి.. తానే అంతా అయి నడిపిస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలొస్తున్నాయి. తాము పెంచి పోషిస్తున్న డీసీఐలో ఇంత జరుగుతున్నా పోర్టు అధికారులు కనీసం స్పందించడం లేదనీ.. ఇప్పటికైనా వారు స్పందించి చర్యలు తీసుకోకపోతే.. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ భారీ నష్టాల్లో కూరుకుపోతుందని కొందరు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రధాన దృష్టి సారించాలి

ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జేసీ కె. మయూర్ అశోక్, ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ్ లతో కలిసి వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంకేతిక ప్రమాణాలను పాటిస్తూ భీచ్ రోడ్డులో ఎంత మంది ఆశీనులు కాగలరు, అదనపు వేదికల్లో ఎంత మంది ఆశీనులు కాగలరు అనే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. ప్రతి 24 చ.అడుగులకు ఒక్కరి చొప్పున యోగాసనాలు వేసేందుకు అనువుగా ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే ప్రజలను తీసుకొచ్చే వాహనాల నిర్వహణలో పక్కాగా వ్యవహరించాలన్నారు. ట్రాఫిక్ పరమైన ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కంపార్ట్మెంట్ వారీగా బస్సులను కేటాయించాలని, ఆయా వాహనాలకు గుర్తించిన ప్రదేశాల్లో పార్కింగు వసతి కల్పించాలని సూచించారు. వాహనాల రాకపోకల విషయంలో గందగరగోళం తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించి యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నోడల్ అధికారి సూచించారు. జిల్లాలో చేపట్టిన చర్యలను మ్యాపుల సాయంతో కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వివరించారు. జేసీ, ఈపీడీసీఎల్ సీఎండీతో పాటు భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు

## టీడీపీ మహానాడు ఒక ఫార్స్: బొత్స

తెలుగుదేశం ఏ చెప్పిందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది అసమర్థ పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, సభ్యత మరిచి దారుణమైన భాషతో వ్యక్తిగత దూషణలు చేసేందుకే మహానాడును పరిమితం చేశారని ధ్వజమెత్తారు. చివరికి రాష్ట్రంలో పదోతరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల జవాబుపత్రాలను కూడా సరైన విధంగా మూల్యాంకనం చేయించలేని స్థాయికి విద్యాశాఖను తీసుకువెళ్ళిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ చేతకాని ప్రభుత్వంలో విద్యార్థులకు సైతం దారుణమైన అన్యాయం జరగడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే....కడపలో మహానాడు పేరుతో తెలుగుదేశం పార్టీ పెద్ద డ్రామా ప్రదర్శించింది. కొత్త టెక్నిక్‌లతో లేనివి ఉన్నట్లుగా చూపించారు. ఏడాది కాలంలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేక, జిమ్మిక్కులతో ప్రజలను మభ్య పెట్టేందుకు మూడు రోజుల పాటు చాలా తాపత్రేయ పడ్డారు. ప్రతి రాజకీయ పార్టీకి ఆవిర్భావ దినం సందర్భంగా కార్యక్రమాలు చేసుకోవడం సహజం. అధికారంలో ఉన్న పార్టీ తాను చేసిన పనులను చెప్పుకుంటుంది. కానీ టీడీపీ మాత్రం అధికారంలో ఉండి, ఏడాది కాలంలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేక, వైయస్ఆర్‌సీపీని ఆడిపోసుకుని ఆత్మస్తుతి–పరనిందకే పరిమితమయ్యారు. స్థాయిలేని వ్యక్తులతో సభ్యత లేకుండా మాట్లాడిన భాషను మొత్తం రాష్ట్ర ప్రజానీకం అంతా చూశారు.

### మహానాడు సాక్షిగా పథకాలపై ఎందుకు స్పష్టత ఇవ్వలేదు?

మహనాడు సాక్షిగా ప్రజలకు హామీ ఇచ్చిన పథకాలను ఎప్పుడు, ఏ తేదీల్లో అమలు చేస్తామో ఎందుకు చెప్పలేక పోయారు? వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో మేం ఏం చేశామో ఇప్పటికీ గట్టిగా చెప్పగలం. వైయస్ఆర్ జిల్లా పేరును వైయస్ఆర్ కడప జిల్లాగా మార్చుకున్నారు. గత ప్రభుత్వంలో ఎన్టీఆర్ జిల్లాగా విజయవాడ ప్రాంతంలో కొత్త జిల్లాను ఆనాడు సీఎం వైయస్ జగన్ ప్రకటించారు. మరి ఎన్టీఆర్ జిల్లాను కూడా ఎన్టీఆర్ విజయవాడ జిల్లాగా కూటమి ప్రభుత్వం మారుస్తుందా? ఈ రాష్ట్రానికి సేవలు అందించిన ముఖ్యమంత్రులకు ఇచ్చే గౌరవం ఇదేనా? ఇంత సంకుచితంగా సీఎం చంద్రబాబు ఎలా ఆలోచిస్తున్నారు?

### పదోతరగతి జవాబుపత్రాల మూల్యాంకనంపై సమీక్ష ఏదీ?

పదో తరగతి పరీక్షలు రాసి ఫెయిల్ అయిన విద్యార్థులు రీ వెరిఫికేషన్ పెట్టుకుంటే వారికి ఏకంగా తొంబై మార్కులు వచ్చాయి. ఇటువంటి పరిస్థితిని ఎప్పుడైనా చూశామా? 16వేల మంది తమ పేపర్లను కరెక్షన్ చేయించుకుంటే దానిలో అధికశాతం అస్తవ్యస్తంగా పేపర్ల మూల్యాంకనం చేసినట్లుగా తేలింది. గతంలో ఏ నాడైనా అయిదు వేల కంటే ఎక్కువ మంది విద్యార్థులకి కరెక్షన్‌లో భిన్నంగా ఫలితాలు వచ్చాయా? మొదట ఇరవై మార్కులు వచ్చి, తరువాత రీవాల్యుయేషన్ తరువాత తొంబై మార్కులు వచ్చిన ఘటనలు ఎన్నడూ లేవు. దీనిని బట్టి చాలా దారుణంగా పదోతరగతి విద్యార్థుల జవాబుపత్రాలను దిద్దారనేది అర్థమవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పదోతరగతి పరీక్షల రీవాల్యుయేషన్‌పై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఇందులో ఎటువంటి తప్పులు చేశారో కనీసం సమీక్ష అయినా చేసుకున్నారా? గతంలో రోజుకు నలబై జవాబుపత్రాలను ఒకొక్కరికి ఇచ్చేవారు. కానీ తాజాగా వాల్యుయేషన్ చేసిన వారికి రోజుకు ఎన్ని జవాబుపత్రాలను దిద్దాలని ఇచ్చారో బయటపెట్టాలి. విద్యాశాఖ అసమర్థత కారణంగా విద్యార్థులు ఎంత క్షోభకు గురయ్యారో అర్థం చేసుకోవాలి. ఈ వ్యవహారానికి బాధ్యులైన వారిపై ఏం చర్యలు తీసుకున్నారో బయటపెట్టాలి. ఈనాడు వంటి ఎల్లో మీడియా పత్రికల్లో ఈ వ్యవహారాన్ని వక్రీకరించేలా ఎందుకు కథనాలు రాయిస్తున్నారో చెప్పాలి.

### మీడియా ప్రశ్నలకు సమాధానం ఇస్తూ...

ఉర్సాకు ఎంతకు భూములు ఇచ్చారో బయటపెట్టాలి. కారుచౌకగా కట్టబెడుతున్నారన్న మా ఆరోపణలను వాస్తవం కాదని దమ్ముంటే నిరూపించాలి. ఈ రోజు ఈనాడు పత్రికలో ఇరవై శాతం ఇలాగే రీవాల్యుయేషన్‌లో మార్కుల్లో తేడాలు రావడం సహజమన్నట్లుగా వచ్చిన కథనం పూర్తి అవాస్తవం. ఏ ఏడాది అయినా అయిదు వేల మంది కంటే ఎక్కువ విద్యార్థులకు రీవాల్యుయేషన్‌లో మార్కుల్లో భారీ వ్యత్యాసాలు రాలేదు. ప్రతిఏటా కనీసం పద్నాలుగు రోజులు జవాబు పత్రాలను దిద్దేవారు. కానీ తాజాగా మాత్రం తొమ్మిది రోజుల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేశారు. జవాబు పత్రాలను దిద్దేవారిపై పనిఒత్తిడిని పెంచారు. వాల్యుయేషన్ సెంటర్లు, టీచర్లను పెంచకుండా ఎక్కువ జవాబుపత్రాలను దిద్దాలని ఇవ్వడం వల్లే ఇటువంటి ఫలితాలు వెలువడ్డాయి. మహానాడులో రైతుభరోసా ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వంలోని వ్యవసాయశాఖ మంత్రి ఎందుకు ప్రకటించలేదు? అమ్మ ఒడి, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగభృతి ఇలా కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో తేదీలతో సహా ఎందుకు సంబంధిత మంత్రులు ఎందుకు వెల్లడించలేదు? ఏడాది కూటమి పాలనలో ప్రజలకు జరిగిన మోసాన్ని ఎత్తి చూపుతూ జూన్ 4వ తేదీన రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రజలను కలుపుకుని ఆరోజు నిరసనలు, ర్యాలీలు నిర్వహించి, అధికారులకు వినతిపత్రాలు సమర్పించనున్నామన్నారు.

## అవగాహన కల్పించండి

అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడుతున్న ఫారం ఫండ్స్ ఏర్పాట్లపై రైతులతో ఆయన నేరుగా సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో వర్షాలు లేని సమయంలో పంట పొలాలలో ఏర్పాటు చేసుకున్న ఫారం ఫండ్స్ వలన నీటిని నిలవ చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆయా పంట పొలాలలో ఫారం ఫండ్స్ ఏర్పాట్లు ఆయా పంట పొలాలు నీటి తడిని కలిగి ఉంటాయని తద్వారా రబీ పంటలకు ఇబ్బంది లేకుండా వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, జాయింట్ కలెక్టర్ ఫర్ మాన్ అహ్మద్ ఖాన్, డ్వామా పిడి సుధాకర్ రావు, ఆర్డిఓ సాయి ప్రత్యూష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నరసన్నపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు.




## ఇళ్ళు దొంగతనం కేసును చేధించిన పోలీసులు



**పరవాడ, మే 31, మేజర్‌న్యూస్:** మండలంలో గల గొర్లివానిపాలెం మంత్రిపాలెం జె ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీలో ఇటీవల వరుసగా 7 ఇళ్ళు లో చోరీ జరిగిందని బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా అన్ని దొంగతనాలు ఒకే వ్యక్తి చేసినట్లు తెలిందని డిఎస్పి విష్ణు స్వరూప్ తెలిపారు. శనివారం సాయంత్రం పరవాడ పోలీస్ స్టేషన్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి విష్ణు స్వరూప్ మాట్లాడుతూ పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల మధ్యాహ్న సమయంలో వరస దొంగతనాలు జరగడంతో తమ సిబ్బంది సాంకేతిక ఆధారాలతో నిందితులు గుర్తించి అరెస్ట్ చేశారని తెలిపారు. విజయనగరం జిల్లా గరివిడి మండలం కాపుసంభవం గ్రామానికి చెందిన ముగిడి రాంబాబు ఈ ఇళ్లలో చోరీలు చేసినట్టు నిర్ధారణ జరిగిందని చోరీ చేసిన సొత్తును తమ సిబ్బంది రికవరీ చేశారని తెలిపారు కాగా చోరీ సొత్తు వివరాలు ఇలా ఉన్నాయి .బంగారాభరణాలు 13నార తులాలు చోరికి గురైతే పదితులాలు సేకరించామని అలాగే వెండి వస్తువులు 62 తులాలు జరగా 39తులాలు రికవరీ చేశామని తెలిపారు. నగదు 2,26,500 జరిగితే రికవరీ లక్ష 30 వేల రూపాయలను తమ సిబ్బంది రికావరి చేశారని అన్నారు. ఈ కేసు దర్యాప్తులో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో సిబ్బంది పనిచేసి తొందరగానే దొంగను పట్టుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా క్రైమ్ సిబ్బంది ఎస్వీ సాయి సంతోష్, శ్రీనివాస్, జి వి ఎస్ నాయుడు ల ను అభినందించారు. చోరీలు పాల్పడిన నిందితుడు ను అనకాపల్లి కోర్టులో హాజరపరుస్తున్నామని అన్నారు. పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం జరిగిన వెంటనే నిందితుడిని తొందరగా పట్టుకుని కొంతమేర రికవరీ చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అధనపు ఎస్పీ క్రైమ్ ఎల్ మోహన్ రావు తదితరులు అభినందించారని తెలిపారు. ప్రజలు ఇళ్ల నుండి బయటకు వెళ్తున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విలువైన వస్తువులు ఇంటి లోపల జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని ఈ సందర్భంగా తాము సూచిస్తున్నామని అన్నారు . నివాస ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం ఉన్నట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇచ్చినచో నేరాలు జరగకుండా చూడవచ్చని ప్రజలందరూ ఈ విషయమై పోలీస్ వారికి సహకరించాలని డిఎస్పి విష్ణు స్వరూప్ కోరారు.

## అభివృద్ధికి మీ సహకారం అందించాలి..

### హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**నక్కపల్లి, మే 31, మేజర్‌న్యూస్:** నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా అన్ని సదుపాయాలతో లే అవుట్ ఏర్పాటు చేస్తున్నట్లు హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలసి ఎపిఐఐసి, రెవిన్యూ అధికారులు, నిర్వాసిత డి ఎల్ పురం, రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, వేంపాడు గ్రామాల సర్పంచ్ లు, నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ జిల్లా విశాలమైన సాగరతీరం, జాతీయ రహదారి కలిగి పారిశ్రామిక అబివృద్ధికి ఎంతో అనుకూలంగా ఉందన్నారు. జిల్లాలో బల్క్ డ్రగ్, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భూ సేకరణలో నిర్వాసితులైన ప్రజలకు బోధిగలం గ్రామం వద్ద 151 ఎకరాల విస్తీర్ణంలో అన్ని సదుపాయాలతో లేఅవుట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి అయిదు సెంట్లు స్థలం మరియు ఇల్లు కట్టుకొనుటకు తొమ్మిది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 693 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేస్తున్నామని, 209 కోట్లతో లేఅవుట్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లేఔట్ లో పాఠశాల,అంగన్వాడీ, కమ్యూనిటీ హాల్, ఆట స్థలం తదితర అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిర్వాసిత గ్రామాలలో 289 మంది చదువుకున్న యువత ఉన్నట్లు గుర్తించడమైందని, వారికి ఒక్కొక్కరికి 30 వేల రూపాయలతో నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలు అభివృద్ధికి సహకరించాలని, సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. నిర్వాసిత గ్రామాల సర్పంచులు, నాయకులు వారి గ్రామాలలో గల సమస్యలు తెలియజేయగా, అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లాలో టాయ్స్ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నామని, దాని ద్వారా 25వేల మంది మహిళలకు ఉపాధి వస్తుందని తెలిపారు.

## రేవుపోలవరంలో 1500 మందితో యోగాసనాలు

### -హెూం మంత్రి అనిత




**నక్కపల్లి , మే 31, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎస్.రాయవరం మండలం రేవు పోలవరం సముద్రతీరం వద్ద జూన్ 15న సుమారు 1500 మందితో యోగా ప్రోటోకాల్ ఆసనాల శిక్షణ వుంటుందని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్ర భుత్వాలు యోగ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. శనివారం ఉద్దండపురంలో యోగాంధ్ర అవగాహనా ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టూరిజం ప్రాంతాల్లో సామూహికంగా యోగ సనాల కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం జరుగుతోందన్నారు. ప్రజలంతా చక్కని ఆరోగ్యంతో వుండాలన్న ఉద్దేశంతో గ్రామ స్థాయి నుంచి యోగా శిక్షణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని విశాఖ కేంద్రంగా 5 లక్షల మందితో యోగాసనాల కార్యక్రమం వుంటుందని, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరవుతారని ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నామన్నారు. పాఠశాల స్థాయి నుంచి యోగాకు ప్రాధాన్యత ఇవ్వా లని తమ ప్రభుత్వం భావిస్తోందన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చే సేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డీ సీతారామరాజు, యోగా గురువు దవరసింగి రాంబాబు, కూటమి నాయకులు కొప్పిశెట్టి వెంకటేశ్, గెడ్డం బుజ్జి, అబద్ధం, గింజాల లక్ష్మణ రావు, కొప్పిశెట్టి బుజ్జి, మేరుగు నాగేశ్వరరావు, గోసల చినతాతారావు తదితరులు పాల్గొన్నారు.

## పింఛను లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించిన హెూం మంత్రి అనిత




**నక్కపల్లి, మే 31, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం ఉద్ధండపురం గ్రామంలో హెూం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తరువాత గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామస్థులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే ఆపరేషన్ చేయించుకున్న టిడిపి కార్యకర్త ఆవాల నాగేశ్వరరావును పరామర్శించారు. అనంతరం గోవింద్ ఇంటికి వెళ్లిన మంత్రి అనిత..స్వయంగా టీ కాచి, ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. రెండో విడత ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ ప్రజలు పెట్టిన భిక్షతోనే నేను ప్రజలకు సేవ చేస్తున్నాను అని అన్నారు. రేపు ఆదివారం సెలవు కావడంతో, ఫించన్‌లను ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాయకరావుపేట పట్టణంలో అన్నా క్యాంటీన్‌కి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో నక్కపల్లి ప్రభుత్వ హాస్పటల్ వద్ద కూడా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జూన్ నెల నుంచి తల్లికి వందనం పథకం అమలులోకి వస్తుందని, మహిళలకు ఉచిత బస్సు పథకం ఆగస్టు 15 నాటికి ప్రారంభం కానుందని చెప్పారు. తాగునీటి, సాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు లక్ష ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టాల్లో ఉన్నా, ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామ న్నారు.ఉద్ధండపురం జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సీసీ కెమెరాలు, స్టాఫ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను హెూం మంత్రి అనిత ఆదేశించారు.

## జూన్ 2న 1000 మందితో యోగా ప్రదర్శన నిర్వహించడానికి ఏర్పాట్లు

### - ముఖ్య అతిథిగా ఎంపీ సీఎం రమేష్ : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**నర్సీపట్నం, మే 31, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా జూన్ 2న తేదీ సోమవారం నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం కృష్ణదేవి పేటలో పర్యాటక ప్రాంతమైన అల్లూరి సీతారామ రాజు పార్క్ వద్ద వేయి మందితో జిల్లా స్థాయి యోగా ప్రదర్శన నిర్వహిస్తు న్నన్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి యోగాంధ్ర-2025 కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 2వ తేదీ సోమవారం నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం కృష్ణదేవిపేట లో అల్లూరి సీతారామరాజు పార్క్ వద్ద వెయ్యి మందితో పెద్ద ఎత్తున జిల్లా స్థాయి యోగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి లోకసభ పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ ముఖ్య అతిథిగా హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గం పరిధిలో గల నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం మండలా లకు చెందిన అధికా రులతో పాటు యోగాపట్ల ఆసక్తి ఉన్నవారంతా ఈ ప్రదర్శనలో పాల్గొనాలని తెలిపారు. యెగా కార్యక్రమంపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచార కల్పించాలని ప్రతి సచివాలయం ఉద్యోగి 150 మందికి యోగాలో శిక్షణ అందించాలని, వారినందరిని యోగా యాప్ నందు నమోదుచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజినల్ అదికారి షేక్ ఆయిషా, జిల్లా గణాంకాధికారి (సి.పి.ఒ.) జి.రామారావు, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషా రాణి, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె.లావణ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి కె. మనోరమ, నియోజకవర్గ, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, తదితరులుపాల్గొన్నారు.



## రేషన్ డిపోల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ



తెర్లాం, మే 31, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిత్యావసర సరుకుల పంపిణీ రేషన్ డిపోల ద్వారా జరుగునుందని తాసిల్దార్ జి హేమంత్ కుమార్ తెలిపారు శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంతవరకు నిత్యవసర సరుకులు పంపిణీ గత ప్రభుత్వం ఎండియు వాహనాల ద్వారా పంపిణీ జరిపారని వాటిని జీవో నెంబర్ 5 చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి నిలిపివేసినట్లు ఆయన తెలియజేశారు జూన్ 1 నుంచి గతంలో రేషన్ డిపోల ద్వారా నిత్యవసర సరుకులు ఏ విధంగా తీసుకునేవారు అదేవిధంగా జూన్ 1 నుంచి రేషన్ డిపోల ద్వారా సరుకులు తీసుకోవాలని వినియోగదారులకు ఆయన సూచించారు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు డీలర్ల పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు అందుకు ప్రతి వినియోగదారులు రేషన్ డిపోలకు వెళ్లి ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిత్యావసర సరుకులు విడిపించుకోవాలని అలాగే 60 ఏళ్లు పైబడిన వృద్ధులు వికలాంగులు ఒకటి నుంచి 5వ తేదీ లోగా వారికి డోర్ డెలివరీ ద్వారా సరుకులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ విషయమే సంబంధిత డీలర్లకు ఆదేశాలు జారీ చేయడం అయిందని ఆయా సమయంలో ఏ ఒక్క డీలరు లాగిన్ కాకపోతే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అదేవిధంగా మొదటి రోజు ప్రతి డిపో కి వెళ్లి సంబంధిత అధికారులు తనిఖీలు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు ఈ సందర్భంగా ఆయనతోపాటు సిఎస్డిటి అల్లు స్వర్ణలత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చు: ఎంపీడీవో



బాడంగి, మే 31, మేజర్ న్యూస్: యోగా ప్రతిరోజు చేయడం వలన శారీరక, మానసిక శాంతికి మార్గదర్శిగా ఉండి తద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చునని మండల అభివృద్ధి అధికారి ఎస్. రామకృష్ణ తెలిపారు. శనివారం యోగా శిక్షణ ముగింపు చివర రోజు ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని ఆయన మాట్లాడుతూ, "యోగా ను ప్రతిరోజూ జీవనశైలిలో భాగం చేసుకుంటే మాత్రమేసంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించగలము.మానసిక ఒత్తిడిని తగ్గించడానికి, శరీరదుర్బలతలను అధిగమించడానికి యోగాసనాలుఎంతోఉపయుక్తం" అని పేర్కొన్నారు. శిబిరంలో యోగా నిపుణులు వివిధ ఆసనాలను ప్రదర్శించడంతో పాటు, వాటి ఆరోగ్య ప్రయోజనాలను కూడా వివరించారు. పలువురు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. "మన సమాజంలో ఆరోగ్యప్రద జీవన శైలి ప్రాధాన్యం పెరుగుతోంది. అందులో భాగంగా ప్రతి ఒక్కరూ రోజువారీగా కనీసం అరగంట యోగానికి కేటాయించాలి" అని ఎంపీడీవో పిలుపునిచ్చారు.

## పేదల సంక్షేమమే తెదేపా ప్రభుత్వ లక్ష్యం



పూసపాటిరేగ, మే 31, మేజర్ న్యూస్: సంక్షేమం, అభివృద్ధి తెదేపా ప్రభుత్వంలోనే సాధ్యమని మార్కెట్ రాష్ట్ర చైర్మన్, నెల్లిమర్ల తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగారు రాజు అన్నారు. మండలంలోని వెంపడం పంచాయతీలో జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ రాష్ట్ర చైర్మన్ బంగార్రాజు శనివారం పాల్గొన్నారు. కొంతమంది లబ్ధిదారులకు బంగార్రాజు చేతుల మీదగా అందజేసి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందే తెదేపా ప్రభుత్వమని, అటువంటి తెదేపా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కార్యాచరణ పద్ధతిలో అమలు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు , ప్రసాదరావు, అప్పలనాయుడు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళా స్వాతంత్ర సమరయోధులపై అవగాహన



తెర్లాం, మే 31, మేజర్ న్యూస్: స్థానిక గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు మహిళా స్వాతంత్ర సమరయోధుల చరిత్ర కథలను అవగాహన కలిగించారు శనివారం గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన మహిళ స్వాతంత్ర సమరయోధులు ఝాన్సీ లక్ష్మీబాయి కస్తూరిబా గాంధీ కమల నెహ్రూ అనిబిసెంట్ దుర్గాబాయి దేశముఖి స్వరాజ్య లక్ష్మి తదితర మహిళా స్వాతంత్ర సమరయోధులపై విద్యార్థులకు చరిత్ర కథలను క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కె విష్ణు వివరించారు అదేవిధంగా పిల్లల మనోవికాసానికి ఉల్లాసానికి పనికివచ్చే కథలు వినిపించారు. అలాగే గ్రంథాలయ విశిష్టతను గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి సవివరంగా అందించారు. కార్యక్రమంలో వీరితోపాటు విద్యార్థులు పాఠకులు పిల్లలు ఉన్నారు.

## 94 శాతం పింఛన్లు పంపిణీ



బాడంగి, మే 31, మేజర్ న్యూస్: మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారులకు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఒకరోజు ముందుగానే శనివారం 94 శాతం పింఛన్లు పంపిణీ విజయవంతంగా పూర్తయిందని ఎంపీడీవో ఎస్. రామకృష్ణ తెలిపారు భీమవరం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని ఇంటింటికి వెళ్లి పింఛలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు సమిష్టిగా పాల్గొని సమర్థవంతంగా పింఛన్లను లబ్ధిదారుల చెంతకు చేరవేశారని ఆయన అన్నారు లబ్ధిదారులు ఎదురుచూడకుండా, పారదర్శకంగా మరియు సమయపాలనతో పంపిణీ జరపడం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు అని ఆయన తెలిపారు ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా అర్హులైన వారికి సకాలంలో ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని దాని ఫలితంగానే జూన్ 1 ఆదివారం కావడం వలన ఒకరోజు ముందుగానే పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.




## ధూమపానం ఆరోగ్యానికి చేటు

### జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జీవన్ రాణి



విజయనగరం టౌన్, మే 31, మేజర్ న్యూస్: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ జీవన్ రాణి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు త్రాగడం వలన వచ్చే అనేక రకాల దుష్ప్రభావాల కోసం చెపుతూ దానిలో భాగంగా నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, లివర్ క్యాన్సర్ మరియు అనేక రకాలైన జబ్బులు కోసం వివరించారు, ధూమపానం ఆరోగ్యానికి చేటు అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించే విధంగా ర్యాలీ నిర్వహించారు ప్రజలు అనారోగ్యపు అలవాట్లను మానుకొని వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా మంచి అలవాట్లను అవలంబించాలని ఆరోగ్యకరమైన జీవన జీవనశైలిని అలవర్చుకోవాలని తెలియజేశారు అలాగే ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు 40 సంవత్సరాలు దాటిన వారందరూ చేయించుకోవాలని తద్వారా ముందుగా వ్యాధిని గుర్తించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ కె రాణి , జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ కుమార్ , అదనపు జిల్లావైద్యాధికారి డాక్టర్ ఎన్. సూర్యనారాయణ, పి.ఓ.యన్.సి.డి డాక్టర్. వి.వి సుబ్రహ్మణ్య , కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పేదల సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం



బాడంగి, మే 31 మేజర్ న్యూస్: సంక్షేమం మరియు అభివృద్ధి ఒకే దారిలో సాగేవిగా ఉంటేనే రాష్ట్ర సమగ్ర పురోగతికి బాట పడుతుందని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ గజరాయుని వలస ఎంపిటిసి పాలవలస గౌరు అన్నారు అనుభవజ్ఞుడైన నాయకుడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే ఇది సాధ్యమని ఆయన అన్నారు. శనివారం ఆయన స్వగ్రామమైన ఎరుకులపాకలు గ్రామంలో గ్రామాధికారులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పథకం పింఛన్ లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పేదల కోసం సంక్షేమ పథకాలను సకాలంలో అమలు చేయడం తెదేపా ప్రభుత్వం తోనే సాధ్యమని ఒక్కరోజు ముందుగానే పెంచాలని పంపిణీ చేసే ఘనత చంద్రబాబు కి దక్కుతుందని ఆయన అన్నారు అలాగే అభివృద్ధి కార్యక్రమాలను కూడా కార్యాచరణ పద్ధతిలో అమలు చేయగల సామర్థ్యం చంద్రబాబు నాయుడుకే ఉంది," అని గౌరు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు గ్రామ అధికారులు, పలువురు పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలపై ప్రత్యక్షంగా స్పందిస్తూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే తెదేపా పాలన ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు.

## నేడు రేషన్ షాపుల వద్ద నిత్యావసర సరుకుల పంపిణీ

బొబ్బిలి మే 31: మేజర్ న్యూస్: జూన్ 1, 2025 అనగా ఆదివారం ఉదయం నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రేషన్ సరఫరా రేషన్ షాపులలి ద్వారా నిర్వహించ బడుతుందని సిఎస్ డిటి రెడ్డి సాయికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దావాలు వీధి డిపో దగ్గర మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ కుమార్ ఉదయం 9 గంటల కు ప్రారంభిస్తారని తెలిపారు.అలాగే పోర్టబిలిటీ సౌకర్యం అందుబాటులో ఉన్నందున, కార్డుదారులు తమకు సమీపంలోని ఏ రేషన్ షాప్ నుండైనా సరుకులు పొందవచ్చని తెలిపారు. అలాగే 65 సంవత్సరాల పైబడిన లబ్ధిదారులు మరియు దివ్యాంగులకు ప్రతి నెల 1 నుండి 5వ తేదీల మధ్య రేషన్ సరుకులను సంబంధిత రేషన్ డీలర్లు వారి ఇంటి వద్దనే అందిస్తామని చెప్పారు. రైస్ కార్డుదారులందరు ఈ సౌకర్యాలను వినియోగించుకునవలసినదిగా విజ్ఞప్తి చేయడమైనది.




## ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, మే 31, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు నియోజకవర్గంలోని గార, శ్రీకాకుళం రూరల్ మండలం, శ్రీకాకుళం టౌన్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖ ఎ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని వినతులను అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కారం మార్గం చూపిస్తామని శంకర్ అన్నారు. కూటమి పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గత ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడంతో పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు అందుతున్నాయన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్, డ్రైన్లు, సాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వినతులు అందుతున్నాయని వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తున్నామని గత 10 నెలల్లోనే ప్రజాప్రభుత్వంగా ప్రజలతో మన్ననలు అందుకున్నామని వివరించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని శంకర్ వివరించారు. ఇళ్లు కావాలని పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయని రాష్ట్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఒక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో మార్పులపై సమావేశం



**టెక్కలి, మే 31, మేజర్‌న్యూస్:** ఎన్నికల కోసం ఓటరు జాబితాలో చేయాల్సిన మార్పులు చేర్పులను అధికారులు దృష్టికి తీసుకురావాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో శనివారం వివిధ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఫార్మ్ 16 పై వివిధ పార్టీల సూచనలు, సలహాలు, ఫిర్యాదులు ను ఆయన స్వీకరించారు. కొత్త ఓటర్లుగా నమోదు చేయడం, ఓటరు జాబితాలో సవరణలు చేయడం వంటివి చేపడుతారని, రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కోరారు. కొత్త ఓటర్లు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పు, చేర్పులు, జాబితాలో చనిపోయిన వారి పేర్లను, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారు పేర్లు తొలగింపు, చిరునామా మార్పు, తప్పులను సరిదిద్దడం వంటివి అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, టెక్కలి నియోజకవర్గం కో కన్వీనర్ నడుపూరు లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి నేతింటి రాజారావు, టెక్కలి మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు ,కోటబొమ్మాళి మండల అధ్యక్షులు బోయిన రమేష్,వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో ఒకరు అరెస్ట్..



**నరసన్నపేట, మే 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం మడపాం టోల్గేట్ సమీపంలోని పదహారువ నెంబర్ జాతీయ రహదారిపై అనుమానితను నుండి గంజాయి స్వాధీనం చేసుకున్న నరసన్నపేట పోలీసులు. విశ్వసనీయ సమాచారం మేరకు నరసన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలోని పోలీసులు నిఘాపెట్టి మడపాం టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఉండగా, టోల్గేట్ సమీపంలోని ఒక హెూటల్ వైపు జెన్ని రత్నాకర్ (42) అనే వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా ఎస్సై తన సిబ్బందితో కలిసి అతనిని వెంబడించి పట్టుకున్నారు. అతని చేతిలో ఉన్న సూట్ కేసును పరిశీలించగా అందులో 10 ప్యాకెట్లులో సుమారు 10.810 కేజీల బరువు గల గంజాయి పువ్వులు, కాండం, మొగ్గలు గల ఘాటైన వాసన కలిగిన గంజాయి ఉన్నట్లు తెలుసుకొని సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. నరసన్నపేట సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి. శ్రీనివాసరావు, నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు, ఎస్ ఐ దుర్గాప్రసాద్ వెల్లడించారు.

## వైస్సార్సీపీ పార్టీ యువజన విభాగ కమిటీ జాయింట్ సెక్రటరీగా రాఘవరావు



**పోలాకి, మే 31, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ జాయింట్ సెక్రటరీగా పోలాకి మండలం బెలమర పాలవలస గ్రామానికి చెందిన చింతు రాఘవరావు ను నియమిస్తూ అధిష్టానం శుక్రవారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో శనివారం రాఘవరావు మాట్లాడుతూ తనకి బాధ్యతను అప్పగించడంపై మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ మరియు యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్యలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### పలాస జూనియర్ సివిల్ జడ్జి మాధురి



**పలాస, మే 31, మేజర్‌న్యూస్:** జూలై 5 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి కోరారు.శనివారం పలాస మండల న్యాయ సేవా సంఘం అధికారి మరియు జూనియర్ సివిల్ జడ్జి అయిన యు మాధురి ఆధ్వర్యంలో పలాస కోర్టును స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర లో గల పాత ఎస్ఎఫ్ఎస్ స్కూల్ బిల్డింగ్ లోకి మార్చడం జరిగిందని ఈ విషయాన్ని అధికారులు కక్షిదారులు ఇకనుంచి జరగబోయే కోర్టు కార్యక్రమాలకు ఈ సందర్భంగా జడ్జి యు మాధురి మాట్లాడుతూ జూలై 5న జరగబోయే జాతీయలోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అంతేకాకుండా ప్రతీ కార్యాలయంలో మహిళల రక్షణ కొరకు ఇంటర్నల్ కమిటీ వేయాలని ఎవరైనా మహిళలు వేధింపులు గురైనట్లయితే వారు ఆ కమిటీకి తెలియజేసి తప్పు చేసినోడికి శిక్ష పడేలా చూడవచ్చునని తెలిపారు అంతేకాకుండా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఎక్కడైనా అనాథ పిల్లలు లేదా వదిలివేయబడ్డ పిల్లలు ఉంటే వారిని గుర్తించి వారందరికీ ఆధార్ కార్డు అందజేయాలని రాష్ట్ర న్యాయ సంఘం సంస్థ వారు సాధి అనే పదకం ద్వారా ఆదేశించారు రాష్ట్ర న్యాయ సంఘం ఆదేశాలు మేరకు త్వరలో అన్ని డిపార్ట్మెంట్లతో కలిసి వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్టు జూనియర్ సివిల్ జడ్జ్ తెలిపారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్ ,కేర్ పట్నాయక్జా,యింట్ సెక్రెటరీ జి ఎం ఎస్ అనిల్ రాజ్,ఏ జి పి పిండి వెంకట్రావు, పైల రాజరత్నం నాయుడు, తాండ్ర మురళి,విగ్నేష్, రవికుమార్, చంద్రశేఖర రావు గారు, సుధారాణి రవి పట్నాయక్, చిట్టిబాబు లోకేష్,ఎమ్మార్వో కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీడీవో వసంతరావు, డిప్యూటీ ఎంపీడీవో మెట్ట వైకుంఠ రావు, ఎంఈఓ శ్రీనివాస్,, ఐసిడిఎస్ సూపర్వైజర్ యు లత, కాశీ బుగ్గ సీఐ సూర్యనారాయణ, వజ్రకరూరు ఎస్సై నిహార్,వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు

## పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా అధ్యక్షులు కలమట



**కొత్తూరు, మే 31, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మాతల పంచాయతీ కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన వృద్ధాప్యపు వితంతు పెన్షన్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకట రమణ వృద్ధులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వృద్ధులు అండగా పెన్షన్లు ప్రతీ నెల ఒకటవ తేదికి అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు.వృద్ధులు వితంతువులకు ఈ పెన్షన్లు ఆసరాగా ఉంటుందని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం హయాంలో పెంచిన వెయ్యి రూపాయలు పెన్షన్ దారునికి పూర్తి స్థాయి లో అందేసరికి ఐదేళ్లు పట్టిందని కూటమి ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీ మేరకు మొదటి నుంచే అందజేయడం జరిగిందని అన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లును సద్వినియోగం చేసుకోవాలి



**కోటబొమ్మాళి, మే 31, మేజర్‌న్యూస్:** రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లును సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ అన్నారు. శనివారం మండలం తిలారు గ్రామంలో ప్రభుత్వ సబ్సిడీపై అధించిన వ్యవసాయ యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహకారంతో ఈ పవర్‌తిల్లర్ మంజూరు అయిందని అయితే కావాల్సిన రైతులు ఇటువంటి ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవటానికి ముందుకువస్తే మంత్రి ప్రోత్సాహం ఉంటుందని ప్రతీ రైతు యాంత్రీకరణ విధానంపైన దృష్టి సారించాలని దీంతో వ్యవసాయ సులభతరం అవుతుందని ఆయన వివరించారు.

## ఘనంగా చంద్రంపాలెం కళ్యాణ మండపం శంకుస్థాపన



**మధురవాడ, మే 31, మేజర్‌న్యూస్:** చంద్రంపాలెం గ్రామం కళ్యాణ మండపం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం శనివారం గ్రామ ప్రజలు యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ ఏడవ వార్డు పరిధి చంద్రపాలెం ఎన్జీవోఎస్ కాలనీ సమీపంలో చంద్రపాలెం గ్రామ ప్రజలందరి కోసం కళ్యాణ మండపం కొరకు కేటాయించిన స్థలంలో కళ్యాణ మండపం నిర్మాణం భూమి పూజ కార్యక్రమం శనివారం ఏడో వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ పిల్ల వెంకటరావు దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామ ప్రజలు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రంపాలెం గ్రామంలో పేద, మధ్యతరగతి ప్రజలందరూ నివసిస్తున్నారని వారందరూ ఇరుకు రోడ్లు, నివాసాల మధ్య శుభకార్యాలు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. దీని మూలంగా వర్షాలు పడినప్పుడు శుభకార్యాలకు ఆటంకంగా ఏర్పడి ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. ప్రస్తుతం చంద్రంపాలెం గ్రామ ప్రజలు అందరూ ఏకమై ఒకటిగా నిలిచి కళ్యాణ మండపం నిర్మాణం కార్యక్రమం తలపెట్టడం ఒక మంచి శుభకార్యానికి నాంది పలకడం విశేషమని ఆ కార్యక్రమానికి కార్పొరేటర్ గా ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. త్వరితగతిన ఈ కళ్యాణ మండపం నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గ్రామ ప్రజలందరి చిరకాల కోరికను నెరవేర్చలని గ్రామ ప్రజలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రంపాలెం గ్రామ ప్రజలు, గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం శంకుస్థాపన చేసిన స్థలంలో ఏర్పాటు చేసిన భోజనాల కార్యక్రమంలో వేలాది మంది గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## 12 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ అందజేత



**ఆరిలోవ, మే 31, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ను విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు12 వ వార్డులో ర్హులైనవృద్ధులకు,వితంతువులకు, దివ్యాంగులకు ఒకటో తారీఖు ఆదివారం సెలవుదినం కారణంగా ఒక్క రోజు ముందుగానే అనగా 31 వ తారీఖున ఉదయం 7 గంటలకే ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ అందజేశారు. పెన్షన్ పొందిన ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు కి,పవన్ కళ్యాణ్ కి స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు,వార్డు అధ్యక్షులు గాడి సత్యం, పార్లమెంట్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలారావు,జిల్లా పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు,వార్డు ఉపాధ్యక్షులు కాంతారావు,రాపర్తి గణపతి, సచివాలయ సిబ్బంది బి. కిషోర్ పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### పింఛన్లు పంపిణీ చేసిన పల్లా



**గాజువాక, మే 31, మేజర్‌న్యూస్:** ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శనివారం ఆయన 71 వార్డు సుందరయ్య కాలనీ లో గడపగడపకు వెళ్లి పింఛన్లు అందజేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వము ఒకరోజు ముందుగానే సామాజిక పింఛన్లు అందజేస్తుందని అన్నారు. సూపర్ సిక్స్ హామీలో భాగంగా ఈ నెలలో తల్లికి వందనం, రైతు భరోసా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 71 వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, జీవీఎంసీ కమిషనర్ శేషాద్రి , ఏపీడి, సచివాలయం సెక్రటరీ శ్రీనివాసరావు , టీడీపీ సీనియర్ నాయకులు రొంగలి లక్ష్మీనాయుడు, పప్పు శంకర్రావు, పైడి రామచంద్రరావు, కామేశ్వరరావు, నక్క రాజారావు, కే చంద్ర రావు, పెతకం శెట్టి జగన్ మోహన్ రావు మరియు జనసేన వీర మహిళ గుర్రం శంకరమ్మ, ఆర్ పి లక్ష్మి మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందుగా పెన్షన్ లు పంపిణీ

### – కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**ఆరిలోవ, మే 31, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామక్రిష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డు కార్పొరేటర్ కెల్లా సునీతా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఒకరోజు ముందుగా శనివారం అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పొత్రకండ ధర్మారావు, వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి , యూనిట్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి , యూనిట్,బీసీ సెల్ అధ్యక్షులు వడిసెల శ్రీను, బూత్ ఇంచార్జ్ లు మచ్చా జ్యోతమ్మ, పంగా రాధమ్మ పాల్గొన్నారు.

## సమాచారశాఖ ఇంజనీర్ మల్లికార్జునరావు సేవలు ఆదర్శనీయం



**విశాఖపట్నం, మే 31, మేజర్‌న్యూస్:** సమాచార పౌర సంబంధాల శాఖలో అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్‌గా ఉత్తమ సేవలు అందిస్తూ శాఖ ఖ్యాతిని పెంచిన సీహెచ్. మల్లికార్జునరావును జిల్లా పౌర సంబంధాల అధికారి ఎస్.వి.రమణ హృదయపూర్వకంగా అభినందించారు. శనివారం జిల్లా కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. మల్లికార్జునరావు 33 సంవత్సరాల సుదీర్ఘ సేవలో ఎల్లప్పుడూ నిబద్ధతతో, సంయమనంతో విధులు నిర్వహించారని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విభజన అనంతర ఆంధ్రప్రదేశ్ వరకు రెండు రాష్ట్ర అసెంబ్లీ లలోనూ తన పనితనంతో ఆదర్శంగా నిలిచిన మల్లికార్జునరావు, ప్రతి అంశంలోనూ తనదైన శైలిలో నిపుణతను ప్రదర్శించారని, ముక్కుసూటి ధోరణితో సహవాసులను ఆకట్టుకున్నారని చెప్పారు. ప్రాంతీయ సమాచార ఇంజనీర్ కార్యాలయపు సూపరిండెంట్ అన్నమ్మ మాట్లాడుతూ మల్లికార్జునరావు ఓ సున్నిత మనస్కుడే కాక, కార్యాలయ విధులపట్ల నిబద్ధత గల వ్యక్తి అని పేర్కొన్నారు. డివిజనల్ పీఆర్వో నారాయణరావు మాట్లాడుతూ, మల్లికార్జునరావు గారు వృత్తి పట్ల అంకితభావంతో పాటు, సహోద్యోగులతో ఉన్న సహకార శైలితో కూడా అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఇంజనీర్ బాలాజీ, ఏపీఆర్వో శ్రీనివాసరావు, ఏవీఎస్ వెంకట్రావు, సీనియర్ అసిస్టెంట్ మాధవి, పీఆర్వో కిషోర్ , పాత్రికేయులు శ్రీనివాసరావు, భగవాన్ తదితరులు మల్లికార్జునరావు సేవలను కొనియాడారు. అనంతరం మల్లికార్జునరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు , రాష్ట్ర సమాచార కేంద్రం, ప్రాంతీయ సమాచార ఇంజనీర్ కార్యాలయం, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచినీర వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**అనకాపల్లి ప్రతినిధి, మే 31, మేజర్‌న్యూస్:** జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నందున మంచినీరు కలుషితంగా కాకుండా, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లాకలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ, వైద్యశాఖ, గ్రామీణ నీటిసరఫరా, పంచాయతీరాజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు పడుతున్నందున వ్యాదులు ప్రబలకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మంచినీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, క్లోరినేషను చేసిన నీటినే సరఫరాచేయాలన్నారు. కాలువలలోను, పరిసర ప్రాంతాలలోను మురుగునీరు నిలువలేకుండా చూడాలని, మంచినీటి పైపులు లీకేజీలు లేకుండా తనిఖీలు చేయాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి వారం డ్రైడే పాటించాలని తెలిపారు. ఆసుపత్రులలో అవసరమైన మందులు నిల్వచేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## గ్రేటర్ విశాఖ 66వ వార్డులో పించన్ల పంపిణి

**గాజువాక, మే 31, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ 66 వార్డులో శనివారం ఒకరోజు ముందుగానే అవ్వ తాతల, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇంటింటికి వెళ్లి ఇవ్వటం జరిగింది, మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో వార్డ్ అధ్యక్షుడు గోమాడ వాసు నేతృత్వంలో ఉదయం 9 గంటలకల్లా ఒకరోజు ముందుగానే 90% సచివాలయం వెల్ఫేర్ తో కలిసి ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు పెన్షన్ ఇవ్వటం, వాళు కళ్ళల్లో ఆనందాన్ని,, వ్యక్తపరుస్తూ సంతోషంతో రేపు ఒకటో తారీకు నుండి రేషన్ కూడా మాకు ఏ సమయం వెసులుబాటు ఉంటే ఆ సమయంలోనే తీసుకునే ఏర్పాటు చేసినందుకు ప్రతి ఒక్కరూ( కూటమి)



ప్రభుత్వానికి, గాజువాక ముద్దుబిడ్డ పల్లా శ్రీనివాసరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు, ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు, సచివాలయం వెల్ఫేర్ పాల్గొన్నారు.

## రిటార్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి

**విశాఖపట్నం, మే 31, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు మరియు కళాశాలల పదవీ విరమణ ఉద్యోగులకు న్యాయంగా రావల్సిన బెనిఫిట్స్‌ను తక్షణమే విడుదల చేయాలని సాంఘిక సంక్షేమ రిటైర్డ్ గురుకుల ఉద్యోగుల రాష్ట్ర అద్యక్షుడు కె.కామయ్య డిమాండ్ చేశారు. 2018 నుండి ఇప్పటివరకు పదవీవిరమణ చేసిన వారికి రావల్సిన సాలరీ ఎరియర్స్, డీఎ, మెడికల్ రియంబర్స్‌మెంట్, ఇ ఐ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలు చెల్లించలేదన్నారు. ఈ విషయంపై ప్రభుత్వానికి ఎన్ని వినతులు పంపించినప్పటికీ స్పందనలేదని అవేధన వ్యక్తం చేశారు. ఇందుకు సంభందించిన పలు అంశాలపై సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాచారం ఇవ్వలేదన్నారు. 2019 నుండి నేటి వరకు గురుకుల సంస్థల ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక అడిట్ అవసరమని, విరివిరిగా నిధులు మంజూరు, ఖర్చుల వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వందల కిలోమీటర్లు ప్రయాణించే శక్తిలేని వృద్దులు, ఆపీసుల చుట్టూ తిరిగి తమ హక్కుల కోసం వేడుకుంటున్న అధికారులు స్పందించడం లేదన్నారు. పదవీ విరమణ చేసిన కొంతమంది ఉద్యోగులు ఏ ప్రయోజనం లేకుండానే మృతి చెందారని, మరికొందరు అనారోగ్య సమస్యలతో , అప్పులతో, పిల్లల పెళ్ళిల్లు కూడా జరిపించుకోలేని స్థితిలో ఉన్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి పదవీవిరమణ ఉద్యోగులకు రావల్సిన ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.

## జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ శివప్రసాదరాజును సన్మానించిన మేయర్



**విశాఖపట్నం, మే 31, మేజర్ న్యూస్:** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరని ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని ఆనందంగాను, ఆరోగ్యంగా గడపాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో ఉద్యోగ విరమణ పొందిన జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాద రాజును పలువురు కార్పొరేటర్లతో కలిసి ఘనంగా మేయర్ సన్మానించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరినప్పటి నుండి ఉద్యోగ విరమణ పొందినంతవరకు ప్రతి ఉద్యోగి అంచలంచెలుగా ఎదుగుతూ ఇంజనీర్లు గా, అధికారులుగా తను చేస్తున్న పనుల్లో భాగంగా ఎన్నో ఒడిదుడుకులకు, ఒత్తిడిలకు లోనవుతారని వాటినన్నింటినీ అధిగమించి ప్రజాసంక్షేమము, అభివృద్ధికి కృషి చేస్తూ 62 ఏళ్ల పాటు ఉద్యోగం చేయడం ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ చేసిన పి.శివప్రసాద్ రాజు జీవీఎంసీ నందు ప్రధాన ఇంజనీర్ గా జీవీఎంసీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అందుకు సహకరించిన వారి కుటుంబ సభ్యులకు మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి ఉన్నత అధికారిగా ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆనందదాయకంగానూ, ఆరోగ్యంగానూ ఉండాలని కోరు కున్నట్లు మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కార్పొరేటర్లు బల్లా శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, శరగడం రాజశేఖర్, గొలగాని వీరా రావు, బొండా జగన్నాథం, కొణతాల సుధా, గొలగాని పోలరావు పాల్గొన్నారు.

## వీధి కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్



**విశాఖపట్నం, మే 31, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలో గల వీధి కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ పరిధిలోని పెదగదిలి వద్ద వీధి కుక్కలకు యాంటీ రబీస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జీవీఎంసీ వెటర్నరీ డాక్టర్ ఎన్. కిషోర్ కుమార్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ నగరంలోని వీధి కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని, శనివారం పెదగదిలి వద్ద 52 వీధి కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేసి రేబిస్ నిర్మూలన టీకా కార్యక్రమం నిర్వహించడమైనదన్నారు. ఇది నిరంతరం ప్రతి వార్డులో వేస్తున్నామన్నారు. తెలిపారు. అలాగే ప్రతి పిహెచ్ సెంటర్లో జీవీఎంసీ కార్మికుల తోపాటు ప్రజలకు రాబిస్ వ్యాధి సోకకుండా వ్యాక్సినేషన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఎస్.పి.సి.ఎ ప్రతినిధులు ప్రదీప్ రాజు, శారద జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మికి తులసి పూజ



**విశాఖపట్నం, మే 31, మేజర్ న్యూస్:** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం అమ్మవారికి ప్రత్యేక తులసి పూజను నిర్వహించారు. అలాగే ఉదయ మధ్యాహ్న సాయంత్రం సమయంలో అమ్మవారికి విశేష పంచామృత అభిషేకాలు జరిగాయి. ఉభయ దాతలచే ఆయా పూజలను ఆలయ వేద పండితులు శాస్త్రోత్తముగా చేయించారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## బెంగుళూరులో ఆకట్టుకున్న వీఎంఆర్డీఏ రోడ్ షో



**విశాఖపట్నం, మే 31, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగు ణంగా నిర్దేశిస్తున్న లక్ష్యాలను చేరుకునేందుకు, ఆర్థిక రాజధానిగా రూపాంతరం చెందుతున్న విశాఖను మరింత అభివృద్ధి చేసే దిశగా తీసుకొంటున్న చర్యల్లో భాగంగా మధురవాడలో ఉన్నటువంటి వీఎంఆర్డీఏకి చెందిన (మధురవాడ హైట్స్) 87.80 ఎకరాల భూమిని సంయుక్తంగా (జాయింట్ గా) అభివృద్ధి చేసేందుకు ఆసక్తి కలిగిన వారికోసం బెంగుళూరులో నైట్ ఫ్రాంక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్ షో కార్యక్రమానికి ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ సంస్థలైన గోద్రెజ్ ప్రాపర్టీస్, ఉషా శ్రీరామ్ ప్రాపర్టీస్ మరియు స్థానిక రియల్ ఎస్టేట్ సంస్థలు పాల్గొన్నాయి అని వారు సూచన ప్రాయంగా తమయొక్క సంసిద్ధతను వ్యక్తం చేశారని జాయింట్ కమిషనర్ రమేష్ తెలిపారు. ఈ రోడ్ షోలో ప్రధాన చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్పా, ప్రధాన ఇంజినీర్ భవానీ శంకర్,రోడ్ షో నిర్వాహకులు నైట్ ఫ్రాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీజీఆర్ఎఫ్ ఛైర్మన్‌గా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ



**విశాఖపట్నం, మే 31, మేజర్ న్యూస్:** ఎలక్ట్రిసిటీ కన్స్యూమర్ గ్రీవన్స్ రెడ్రసల్ ఫోరం (సీ.జీ.ఆర్.ఎఫ్) ఛైర్మన్‌గా రెండవ పర్యాయం బి.సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మాది ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మూడేళ్లు పాటు పదవిలో కొనసాగుతారు. 2022 నుంచి 2025 వరకు కూడా సత్యనారాయణ సీజీఆర్ఎఫ్ ఛైర్మన్‌గా సేవలందించారు. కాగా రాష్ట్రంలోని వివిధ న్యాయస్థానాల్లో 1998 నుంచి 2022 వరకు 24 సంవత్సరాలు పాటు జూనియర్ సివిల్ జడ్జి, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా జడ్జి హోదాల్లో న్యాయమూర్తిగా పనిచేశారు. ఆఖరిగా 2022లో జిల్లా జడ్జిగా పదవీ విరమణ చేశారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గత మూడేళ్లు ఆయన నిబద్ధతతో తీర్పులు ఇచ్చారు. కాగా సత్యనారాయణ పునర్నియామకం పట్ల రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు, కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాండ్రేగుల వెంకటరమణ, ఏపీఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.హరిబాబు (ఫైనాన్స్), సీజీఆర్ఎఫ్ సభ్యులు ఎన్.మురళీకృష్ణ (ఇండిపెంట్), ఎస్.సుబ్బారావు (ఫైనాన్స్), బి.సులేఖరాణి (టెక్నికల్) హర్షం ప్రకటించారు.

## 38వ వార్డు జనసేన పార్టీ ఇన్చార్జిగా కొల్లి సింహాచలం



**విశాఖపట్నం, మే 31, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ 38 వార్డ్ ఇన్చార్జిగా కొల్లి సింహాచలం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమెను వార్డులోని జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా ఆహ్వానించారు. వన్ టౌన్ లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శివప్రసాద్ రెడ్డి సమక్షంలో, పార్టీ శ్రేణులంతా పుష్పగుచ్చం ఇచ్చి కొల్లి సింహాచలం ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం వార్డులోని పార్టీ శ్రేణులంతా కలుపుకొని వార్డు బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మాజీ కార్పొరేటర్ బోదిలపాటి ఉమా మాట్లాడుతూ 38వ వార్డులో జనసేన పార్టీ శ్రేణులు అందరికీ., జనసేన పార్టీ నగర అధ్యక్షులు , ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట వేదవాక్కు అన్నారు. ఆయన తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజా సంక్షేమానికి ,పార్టీ బలోపేతానికే అని చెప్పారు. మంచి నాయకత్వ లక్షణాలు ఉన్న కొల్లి సింహాచలం కు 38వ వార్డు జనసేన పార్టీ ఇన్చార్జిగా నియమించడం మంచి పరిణామం అన్నారు. అనంతరం వార్డులోని పార్టీ శ్రేణులు కొల్లి సింహాచలం కు సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హరికృష్ణ, అరుణ్, మారోజు శ్రీనివాస్ , ధర్మవరపు చిన్న, వీర మహిళలు సిహెచ్ శ్రావణి, ధనాలకోట మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణతో శేష జీవితం ఆనందంగా గడపాలి: రమణమూర్తి




**విశాఖపట్నం, మే 31, మేజర్ న్యూస్:** జీవీఎంసీలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం ప్రతి ఉద్యోగికి తప్పనిసరని, ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది లాంటిదని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీలో వివిధ హోదాలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న 12 మంది జీవీఎంసీ అధికారులను, ఉద్యోగులను జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్లు పద్మజ, అప్పలనాయుడు తో కలిసి ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన వారు జివిఎంసిలో సుదీర్ఘకాలం ప్రజల కొరకు ఎన్నో సేవలు అందించారని, రోజులో తన కుటుంబం కంటే తమ సంస్థ కొరకు అంకితమై సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఉద్యోగి తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని వారి విధుల నిర్వహణను కొనియాడారు. సుదీర్ఘ కాలం మనతో విధులు నిర్వహించి నేడు విధులను విడిచి వెళుతున్నందుకు సహతోటి ఉద్యోగులందరికీ భాధ కలుగుతుందన్నారు. పదవి విరమణ పొందిన తర్వాత ప్రతి ఒక్కరూ ఖాళీగా ఉండకుండా తమ ఆరోగ్యం కొరకు, సమాజ సేవ కొరకు ఏదో పని కల్పించుకోవాలని సూచించారు. అనంతరం ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి.నరేష్ కుమార్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి జీవీఎంసీ ఉద్యోగులు పనిచేస్తున్నారని ఉదయం నుండి రాత్రి వరకు రోడ్లపై, కార్యాలయాలలో పనిచేసి ప్రజలకు అనేక సేవలు అందించారని అటువంటి ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందినప్పుడు వారిని సగౌరవంగా జివిఎంసి గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు. అలాగే మన కింద పని చేసే వారికి మీ సూచనలు సలహాలు అందించాలన్నారు. అనంతరం అదనపు కమీషనరు డి.వి.రమణ మూర్తి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులైన ప్రధాన ఇంజినీరు పి.శివప్రసాదరాజు, సీనియర్ అసిస్టెంట్ ఎస్.స్వర్ణరాణి, రికార్డు అసిస్టెంట్లు ఎమ్.బాలక్రిష్ణ, టి.సుబ్రమణ్యం, పి.హెచ్.మేస్త్రీలు ఆర్.సూర్యరావు, జె.సుధాకార్, పి.హెచ్.వర్కర్లు ఎస్.రాజేశ్వరి, ఎ.జనర్ధానరావు, ఎమ్.టి.ఎస్ జి.ధర్మారావు, బాల్యం టీచరు సి.హెచ్.సుభా నాగమణి, సి.ఒ(హెచ్.ఆర్) పోలసీ ఎమ్.నారాయణరావు, మజ్దూరు పి.క్రిష్ణ లకు 98 లక్షల 02 వేల 148 రూపాయల ప్రావిడెంట్ ను అందించి పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందించి అభినందించారు. ఈ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ఏపిడబ్ల్యూఈఎంఎస్ మరియు జేమ్స్ జనరల్ సెక్రెటరీ ఏ అప్పలరాజు, స్పోర్ట్స్ డైరెక్టరు రాజు, సూపరింటెండెంట్లు సన్ని, రియాజ్, ఇతర అధికారులు, ఉద్యోగులు, పదవి విరమణ పొందిన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2న జోన్-2 పరిధిలో తాగునీటికి అంతరాయం

**విశాఖపట్నం, మే 31, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్- 2 వార్డ్ నెం.6, 7 పరిధిలో జూన్ 2వ తేదీన తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలియజేశారు. జి.వి.యం.సి. జోన్- 2, వార్డ్ నెం. 6, 7 పరిధిలో గల త్రాగు నీటిని సరఫరా చేయు ప్రధాన వనరు అయిన గోస్తని హెడ్ వాటర్ వర్క్స్ నుండి త్రాగు నీటిని పంపింగ్ చేయు ప్రధాన 700 ఎం.ఎం.డయా పైప్ లైన్ మారికవలస ఎం.ఆర్.ఎఫ్ టైర్స్ షోరూం దగ్గర లీకులకు గురికావడము వలన మరమత్తులు చేయు నిమిత్తము నీటి పంపింగ్ నిలుపుదల చేయడమైనదని, అందువలన తేది.02-06-2025 అనగా సోమవారం త్రాగు నీటిని సరఫరా చేయుటకు అంతరాయము ఏర్పడుతుందని తెలిపారు. జోన్- 2 వార్డ్ నెం. 6 యందు కొమ్మాది విల్లేజ్, ఎం ఎస్ ఆర్ లే అవుట్, సాయి ప్రియ లే అవుట్,సంపత్ నగర్, లక్షివాని పాలెం యస్.సి. కాలనీ, బక్కన్నపాలెం, రేవళ్ళపాలెం. పి.యం. పాలెం, అశోక్ నగర్, తులసి నగర్, వార్డ్ నెం.7 యందు చంద్రం పాలెం, కళానగర్, కృష్ణ నగర్, యన్.జి.ఓస్ కాలనీ, వుడా కాలనీ మొదలగు ప్రాంతములలో త్రాగునీటి సరఫరాకు అంతరాయము కలుగునన్నారు. ప్రత్యమ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయబడునని, కావున సదరు అంతరాయమునకు ప్రజలు సహకరించవలసినదిగా జీవీఎంసీ కమిషనర్ తరపున కోరడమైనదని నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు తెలియజేశారు.భ్యులకు మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి ఉన్నత అధికారిగా ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆనందదాయకంగానూ, ఆరోగ్యంగానూ ఉండాలని కోరుకున్నట్లు మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కార్పొరేటర్లు బల్లా శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, శరగడం రాజశేఖర్, గొలగాని వీరా రావు, బొండా జగన్నాథం, కొణతాల సుధా, గొలగాని పోలరావు పాల్గొన్నారు.

## ప్రపంచం మొత్తం మన యోగాకు దాసోహం: ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, మే 31, మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాకు ప్రపంచం మొత్తం దాసోహం అయిందని పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురం లైన్స్ క్లబ్ లో వైద్యశాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా అధికారులు యువకులు, రాజకీయ నాయకులతో కలిసి యోగాసనాలు వేసిన ఎమ్మెల్యే విజయచంద్ర యోగా ద్వారా కలుగు ప్రయోజనాలను ఆవశ్యకతను వివరించారు. మోడీ చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా విశేష స్పందన కనిపించిందని వెల్లడించారు జూన్ 21న విశాఖలో జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం రాష్ట్ర ప్రజల అదృష్టమని ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద ఆడ మగ అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు పార్వతీపురంలో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిద్దామని అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు యోగతో అనేక అనారోగ్య సమస్యలు మానసిక సమస్యలు దూరమై ప్రశాంత జీవనం కలుగుతుందని పేర్కొన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన లైన్స్ క్లబ్ వైద్యశాఖ అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, డాక్టర్స్, లైన్స్ క్లబ్ నెంబర్స్ పాల్గొన్నారు.

## ఇందిరా కాలనీలో పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్



**పార్వతీపురం, మే 31, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ నెల జూన్ ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే మే 31వ తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం ఉదయం జిల్లాలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పార్వతీపురం పట్టణంలోని ఇందిరా కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పింఛన్ల పంపిణీలో ప్రజల స్పందన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సదుద్దేశంతో పింఛన్లను పంపిణీ చేస్తుందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో 59.32 కోట్ల రూపాయలు పింఛన్లుగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరి పిల్లలకు విద్యాబోధన అదృష్టంగా భావించాలి

**సీతంపేట మే 31, మేజర్ న్యూస్:**



గిరిజన బాలబాలికలకు విద్యా భోదన చేయడం అదృష్టంగా భావించాలి. గత రెండు రోజులుగా జరిగిన బదిలీల్లో ఉపాధ్యాయులను నొప్పించక ఒప్పించి బదిలీలు జరపడం తో పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి ఉపాధ్యాయుల మనస్సులు గెల్చుకున్నారు. ఫౌజ్ కేసులు, అనారోగ్య సమస్యలు, ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయుల సమస్యలు పరిగణలోకి తీసుకొని డెప్యూటేషన్ వేసేందుకు చొరవ చూపుతానని పీఓ హామీ ఇవ్వడం తో ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉపాధ్యాయ సంఘాల, ప్రజా ప్రతినిధులు జోక్యం ఉండేది. ఈ పర్యాయం ఎటువంటి ప్రలోబాలకు తావు లేకుండా ఉపాధ్యాయల కోరుకున్న చోటే బదిలీలు జరిపారు. కొన్నింటిలో బడి ఈ డు పిల్లలను దృష్టిలో పెట్టుకొని కొంత మంది ఉపాధ్యాయులని ఒప్పించి అక్కడే కొనసాగేలా నచ్చ చెప్పారు. ఏది ఏమైనప్పటికి బదిలీ లు ప్రక్రియ ప్రశాంతంగా పీఓ జరిపారు. కొంత మంది ఉపాధ్యాయులకు వెంటనే పోస్టింగ్ ఉత్తర్వులు ఇచ్చారు. పీఓ కు ఏ పి ఓ చిన్నబాబు, డిడి అన్న దొర, ఏటిడబ్ల్యూ ఓ మంగవేణి, ఉపాధ్యాయ కమిటీ సభ్యులు సహకరించారు.

## సకాలంలో విడివికెలుకు యంత్ర పరికరాలు అందించండి



**సీతంపేట మే 30,మేజర్ న్యూస్:** సీతంపేట ఐటిడిఏ పరిధిలోని వీడివీకే కేంద్రాలకు యంత్ర పరికరాలను సరఫరా చేయుటకు శుక్రవారం ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి టెండర్లను నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ టెండర్ దక్కించుకున్న వారు సకాలంలో యంత్ర పరికరాలను వీడీవీకే కేంద్రాలకు సరఫరా చేయాలని అన్నారు. ఈ టెండర్ కార్యక్రమంలో ఏడుగురు టెండర్ దారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, పీహెచ్ వో గణేష్, వెలుగు డిపియం రవి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గొట్టివలస పరిసరాల్లో ఏనుగులు సంచారం



**గరుగుబిల్లి, మే 31,మేజర్ న్యూస్:** పార్వతీపురం గరుగుబిల్లి ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పరిధిలోని మండలంలోని గొట్టి వలస గ్రామ సమీపంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పైకి శనివారం ఏనుగులు రావడంతో కొద్ది సమయం వాహ నాలు రాక పోకలు నిలిచిపోయాయి. అదే విధంగా రహదారి ఆర్ అండ్ బి రహదారి పక్కనే ఉన్న తోటల్లో ఏను గులు తిష్ట వేయడంతో పంట పొలా లకు వెళ్లేందుకు రైతులు భయాందో ళనలు వ్యక్తం చేస్తున్నారు.మండల పరిధిలోని తోటపల్లి, తదితర గ్రామా ల పరిసరాల్లో గడిచిన కొద్ది రోజులు గా తిష్ట వేసిన ఏనుగులు గుంపు శనివారం గొట్టివలస గ్రామ సమీపం లోని ఆర్ అండ్ బి రహదారి సమీ పంలోని తోటల్లో తిష్ట వేశాయి. అదే విధంగా ప్రధాన రహదారిపైకి ఏనుగు లు రావడంతో వాహన చోదకులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నా రు. గొట్టివలస పరిసరాలలో ఏనుగులు సంచరిస్తుండంతో పరి సర గ్రామాల ప్రజలు భయాం దోళన వ్యక్తం చేస్తు న్నారు. తక్షణమే ఈప్రాంతం నుండి ఏనుగులు తరలించేందుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తు న్నారు.




## 43 ఎస్సి, ఎస్టీ కేసులకు రూ.48.42 లక్షల నష్టపరిహారం చెల్లింపు

### కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం/సీతానగరం, మే 31, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసులు క్రింద 43 కేసులకు రూ.48.42 లక్షలు నష్టపరిహారంగా చెల్లించేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 43 కేసులకు రూ.48.42 లక్షలు నష్టపరిహారంగా చెల్లించగా, 40 కేసులకు రూ .54.50 లక్షలు చెల్లింపు పెండింగ్లో ఉందని, ఆరు కేసులు విచారణ కొనసాగుతుందని వివరించారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే అన్ని వసతి గృహాలు , పాఠశాలలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మొట్ట మొదటి రోజు నుండే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి తగిన పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. విద్యా సంస్థల్లో చేరే విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రం జారీకి అన్ని ఏర్పాట్లు జరిగాయని ఆయన చెప్పారు. కుటుంబంలో ఎవరైనా సభ్యులు గతంలో కుల ధ్రువీకరణ పత్రం కలిగి ఉంటే అటువంటి విద్యార్థులకు తక్షణ కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో కుల ధ్రువీకరణ పత్రం ఎవరికీ లేకుండా మొదటిసారి కుల ధ్రువీకరణ పత్రానికి దరఖాస్తు చేసుకుంటే అటువంటి వారికి 21 రోజుల్లో విచారణ పూర్తి చేసి ధృవీకరణ పత్రాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. డీఎస్సీ, నీట్, జేఈఈ వంటి పరీక్షలకు హాజరయ్యే ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు తగిన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయుటకు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భూ సంబంధిత వ్యవహారాల్లో ఏర్పడిన వివాదాల కారణంగా ఎస్సీ ఎస్టీ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని అన్నారు. వివిధ కులాల మధ్య వివాదాల్లో ఉన్నప్పటికీ ఆయా కేసుల్లో ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వ్యక్తులను భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలుస్తోందని ఆయన చెప్పారు. ఇందుకు ప్రధాన కారణంగా ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం వలన సమస్యకు ముగింపు పలుకుటకు అవకాశం ఉంటుందన్నారు. పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ విజిలెన్స్ అంటే మానిటరింగ్ కమిటీలో జిల్లా స్థాయి అధికారులను సభ్యులుగా నియమించాలని కోరారు. కులాన్ని అడ్డంగా పెట్టుకుని కేసులకు వాడుకోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలపై వివిధ రకాల భూములను ఇతరులు ఆక్రమించుకుంటున్నారని వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ సభ్యులందరూ కృషి చేసి ఎస్సీ, ఎస్టీల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. బాధితుల్లో నమ్మకాన్ని కలిగించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, ఏఎస్పీ అంకిత సురాన , పాలకొండ డిఎస్పీ ఎం రాంబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జలవనురుల కార్యనిర్వాహక ఇంజనీర్ ఆర్ అప్పలనాయుడు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం వినోద్, కమిటీ సభ్యులు నీట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వేణు గోపాల్, కౌలు చిరంజీవులు, సామల సింహాచలం, కయనా బలరాం, అడ్డురు గోవిందమ్మ, బచ్చల దయానంద, జలుమూరు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం



**పార్వతీపురం, మే 31, మేజర్ న్యూస్ :** పేదల పాలిట పెన్నిధిగా, నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామంలో లబ్ధిదారులకు సామజిక పింఛన్లు పంపిణీ చేశారు. పేదల అవసరాలు, సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నమన్నారు. పేదల పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తూ అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నాం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4 వేలు పింఛను మన రాష్ట్రంలోనే ఇస్తున్నామన్నారు. తీవ్ర అనారోగ్యంతో ఉండి, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛను మంజూరు చేసే కార్యక్రమం కూటమి ప్రభుత్వమే చేస్తుందన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండాగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి: రమణారావు



**పాలకొండ, మే 31, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీకి సంబంధించిన లుంబురు గ్రామం దగ్గర జగనన్న కాలనీకి అన్ని విధాలా మౌలిక సదుపాయాలు కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాలా రమణారావు డిమాండ్ చేశారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ జగనన్న కాలనీలో సరైన రహదారులు లేవని, వీధి దీపాలు లేవని, దీనివల్ల అక్కడ నివసిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు ఈ సమస్యపై గతంలో సిఐటియు ఆధ్వర్యంలో పట్టణ పౌరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగర పంచాయతీ అధికారుల దృష్టికి వెళ్లడం కూడా జరిగిందన్నారు అయినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అన్నారు రానున్నది వర్షాకాలం కావడంతో అక్కడ సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజల అసౌకర్యానికి గురవుతారు అన్నారు. అదేవిధంగా జగనన్న కాలనీ దగ్గరలోనే తాత్కాలిక డంపింగ్ యార్డ్ ఉండడంవల్ల దుర్వాసన తో అక్కడున్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు వెంటనే నగర పంచాయతీకి శాశ్వత డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలన్నారు అధికారంలో ఉన్న పాలకుల తో పాటు నగర పంచాయతీ కౌన్సిల్ సభ్యులు , అధికారి యంత్రాంగం దీనిపై శ్రద్ధ చూపాలని అన్నారు ఈ సమస్యలపై అవసరమైతే ఆందోళనకు సిద్ధమవుతామన్నారు

## యోగా ఆరోగ్య ప్రధాత



**సీతంపేట, మే 31, మేజర్ న్యూస్:** యోగా ఆరోగ్య ప్రధాత అని ఎంపిడిఓ బిబి మిశ్రా అన్నారు. కుసిమి సచివాలయం లో శనివారం యోగాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎపిడిఓ మిశ్రా హాజరయ్యారు.వయస్సు తో సంబంధం లేకుండా యోగా తో ఆరోగ్యం తోపాటు మానసిక ప్రశాంతత ఉంటుందాన్నారు. కార్యదర్శి టి రాజారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన రామాలయం ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు



**సీతానగరం/బలిజిపేట మే 31 మేజర్ న్యూస్:** పార్వతీపురం నియోజకవర్గం, బలిజిపేట మండలం, బర్లి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన రామాలయం ప్రతిష్ఠా కార్యక్రమం గత మూడు రోజులుగా జరుగుతుండగా గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని స్వామి వారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేసి సీతారామ సామెత రామ లక్ష్మణలు మూల విరాట్ లను దర్శనం చేసుకుని గ్రామ ప్రజలు అందరూ శుఖసంతోసాలతో ఎల్లకాలం బాగుండాలని స్వామి వారిని వేడుకున్నారు. దైవ కార్యక్రమానికి విచ్చేసిన జోగారావుకి వేద పండితులు మంత్రోచ్చరణలతో స్వాగతం కలికి ఆయనకు స్వామి వారి దివ్యాసీస్సులు అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అలజంగి రవి కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పాలవలస మురలీకృష్ణ, ఎక్స్ జడ్పీటీసీ పాలూరి నారాయణరావు, ఎక్స్ ఏఎంసీ డైరెక్టర్ బుడితి క్రిష్ణమూర్తి, మాజీ సర్పంచ్ అల్లు మహేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎక్స్ ఎంపీటీసీ చప్ప జగ్గు నాయుడు, సుగుణాకర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం



**గరుగుబిల్లి, మే 31, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాల యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమం కొనసాగుతోం ది.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా శనివారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం శాఖా గ్రంధాలయం నిర్వా హకులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా విద్యార్థులకు కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు గ్రామర్,క్విజ్ పోటీలు, నిర్వహించడం జరిగింద న్నారు.వేసవి శిక్షణ శిబిరంను రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎ కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంధాలయంలో నిర్వ హించడం జరుగుతోందని తెలిపా రు.వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల కు చెంది న విద్యార్థులతో పాటు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నా రని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాల ల్లో చదువుతున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాల యంలో నిర్వహించడం జరుగుతుం దని వెల్లడించారు.వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.ఈమేర కు వేసవి శిక్షణ శిబిరమును విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు మధుసూదనరావు పేర్కొన్నారు.

## జోగన్నకు బ్రహ్మరథం పట్టిన గుమ్మడివరం గ్రామ ప్రజానీకం..



**సీతానగరం మే 31 మేజర్ న్యూస్:** మండలం, లచ్చయ్యపేట పంచాయతీ, గుమ్మడివరం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయం ప్రతిష్ఠా కార్యక్రమానికి గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే జోగారావు గ్రామానికి విచ్చేసి రామాలయంలో శ్రీ సీతారాముల విగ్రహాలను దర్శించుకొని గ్రామ ప్రజలు అందరూ బాగుండాలని స్వామి వారి దివ్య ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కి యావత్ గ్రామ ప్రజలు పెద్దలు, మహిళలు, యువత అందరూ పెద్ద సంఖ్యలో ఎదురు వచ్చి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తనపై అమితమైన అభిమానాన్ని చ్పూపిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మీ అందరికీ తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మీ కష్ట సుఖాల్లో ఎప్పుడూ తోడుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎక్కపోలు సింహాచలం, గ్రామ పెద్దలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుండి రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ



**గరుగుబిల్లి, మే31, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామా ల్లోని రేషన్ షాపులు ద్వారా ఆది వారం నుంచి రేషన్ కార్డుల విని యోగదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని మండల తహసిల్దార్ పి బాల వెల్లడించారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ డీలర్లుతో సమావేశంను నిర్వహించారు.ఈసందర్భంగా తహసీల్దార్ పి బాల మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు మరియు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈపాస్ మరియు తూనిక యంత్రా లకు సంబంధించి మండల స్థాయిలో ఏర్పాటుచేసిన సర్వీసు క్యాంపులను రేషన్ డీలర్లు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. వినియోగదారులు నిత్యవసర సరుకులు తీసుకున్న అనంతరం విధిగా రసీదు అంద జేయాల్సి ఉందని డీలర్లకు సూచించారు. పోర్టబిలిటీ విధానము ద్వారా రేషన్ కార్డుల వినియోగదారులు సమీపంలోని ఏరేషన్ షాపునుం డైనా సరుకులు తీసుకోవచ్చని తెలి పారు.65 ఏళ్ల పైబడిన లబ్ధిదారులు తప్పనిసరిగా ఒకటి నుండి 5వ తేదీ మధ్య రేషన్ సరుకులు ఇంటివద్దకే అందజేసేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.సాంకేతిక కారణాలతో రేషన్ కార్డులు వినియోగదారులకు నిత్యవసర సరుకులు నిలుపుదల చేస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ పి బాల పేర్కొన్నారు. నిత్యావసర సరుకులు పంపిణీలో ఎటువంటి అంతరాయం లేకుండా పగడ్బందీగా పంపిణీ చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో రేషన్ షాపుల డీలర్లు ద్వారపురెడ్డి శ్రీనువాసరావు,ఎం బి రూపానందం, మర్రాపు వెంకటతిరు మలరావు,గులిపల్లి అనంతరావు, ముగిది కాంచన, తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై రైతులకు సమీకృత దాణా సరఫరా



**గరుగుబిల్లి, మే 31, మేజర్ న్యూస్:** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం పాడి రైతులకు 50 శాతం రాయితీపై సమీకృత దాణా పంపిణీ చేయడం జరుగుతుందని పార్వతి పురం మన్యం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శివ్వాల మన్మద రావు అన్నారు.మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో 50 రాయితీపై ప్రభుత్వం మంజూరు చేసిన సమీకృ త దానాను రైతులకు పంపిణీ చేశా రు.అనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మన్మధరావు మాట్లాడుతూ తెలుపురేషన్ కార్డు ఉన్న పాడి రైతులకు 50% రాయితీ పై సమీకృత దాణాను అంద జేయ డం జరుగుతుందన్నారు.అదే విధం గా భారత్ పశు ధన్ యాప్ లో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు మాత్ర మే యాభై శాతం రాయితీపై సమీకృ త దానాలు అందజేయడం జరుగు తుందని పేర్కొన్నారు. 50 కిలోల సమీకృత దాణా బస్తా ధర పద కొండు వందల పది రూపాయలు కాగా ప్రభుత్వ సబ్సిడీ పోను అయి దు వందల యాబై అయిదు రూపా యలు రైతులు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం ఒక రైతుకు ఒక బస్తాను మాత్రమే అందజేయడం జరుగుతుందన్నారు.రానున్న వర్షా కాలం సీజన్ లో పశువులకు గొంతు వాపు వ్యాధి రాకుండా ఉండేందుకు ముందస్తుగా వ్యాధినిరోధక టీకాలు వేసేందుకు జిల్లాలోని పశువైద్యాధి కారులకు తగు సూచనలు సలహాలు అందజేయడం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో పశువులకు పలు రకా లు వ్యాధులు వచ్చే అవకాశం ఉంద న్నారు.ఈకార్యక్రమంలో మండల పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, పశువైద్య సిబ్బంది శశికళ, సౌజన్య,తదితరు లు పాల్గొన్నారు.

## చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలి



**బాడంగి, మే 31, మేజర్ న్యూస్:** అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు ఉల్లాసపరిచి ఆట పాటలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కే రాజ్యలక్ష్మి అన్నారు శనివారం ఆయన ఆధ్వర్యంలో బాడంగి ప్రాజెక్టు కార్యాలయంలో బాడంగి, రేజేరు సెక్టార్స్ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ తో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రీ- స్కూల్ విద్యను మరింత ప్రభావవంతంగా అమలు చేయడానికి అవసరమైన పాఠ్యపుస్తకాలును సప్లై చేసిందని నవచేతన, ఆదర్శిలా, పి పి 1, మరియు పి పి 2, ప్రీ-స్కూల్ సిలబస్ బుక్స్‌ను అంగన్వాడీ కేంద్రాలకు అంగన్వాడీ కార్యకర్తలకు పంపిణీ చేసారు ఈ పాఠ్యపుస్తకాలను సీడీపీఓ చేతుల మీదుగా అంగన్వాడీ కార్యకర్తలకు అందజేసారు. వీటిలో ప్రీ- స్కూల్(ప్రైమరీ) విద్యలోని ప్రాముఖ్యత, పిల్లల సర్వతా అభివృద్ధికి అంగన్వాడీ కార్యకర్తల పాత్ర, మరియు కొత్త పాఠ్యపుస్తకాల వాడకాన్ని గురించి విస్తృతంగా చర్చించారు వీటిని సద్వినియోగం చేసుకొని చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సెక్టార్ సూపర్వైజర్లు ఎస్ కే గౌరమ్మ, ఏ శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఖైదీలకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న అన్ని సౌకర్యాలు పూర్తిగా అందించాలి: హరిప్రియ



**పాలకొండ, మే 31, మేజర్ న్యూస్:** రిమాండ్ ఖైదీలగా సబ్ జైల్లో ఉన్న ఖైదీలుకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న అన్ని సౌకర్యాలు పూర్తిగా అందించాలని మండల లీగల్ సెల్ సర్వీసెస్ చైర్ పర్సన్ సి హెచ్ హరిప్రియ అన్నారు శనివారం పాలకొండ సబ్ జైలు సందర్శించి జైల్లో ఉన్న రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు మీకు జైల్లో అన్ని వసతులు అందుతున్నాయా అని అడిగారు రుచి కరమైన ఆహారం ఇస్తున్నారా అని తెలుసుకున్నారు మీకు బెయిల్ కోసం లాయర్ లను ఏర్పాటు చేయాలా అని రిమాండ్ ఖైదీ లను అడిగారు మీయొక్క ఆరోగ్యం పై జైలు అధికారులు వారం వారం ప్రభుత్వ వైద్యులతో పరిక్షలు చేయుస్తున్నారా అని రిమాండ్ ఖైదీలను అడిగారు జైలు సూపరింటెండెంట్ బి జోగులతో మాట్లాడుతు ఇక్కడ రిమాండ్ ఉన్న వీరికి ఎటువంటి సమస్య రాకుండా చూసుకోవాలి అని సూచించారు అనంతరం జైల్లో ఉన్న కిచెన్ స్టోర్ రూమ్ జైలు గదులు తదితర రూమ్ లు పరిశీలించారు ఈ కార్యక్రమం లో న్యాయ వాదులు కె రవి శామ్యూల్ హెడ్ వార్డ్ పి చంద్రరావు జైలు సిబ్బంది పాల్గొన్నారు

## గురుకుల విద్యాలయ ప్రధాన ఆచార్యులుగా అప్పారావు బాధ్యతల స్వీకరణ




**పూసపాటిరేగ, మే 31, మేజర్ న్యూస్:** మండలంలోని పాత కొప్పెర్ల గురుకుల బాలుర విద్యాలయ ప్రధాన ఆచార్యులుగా బి అప్పారావు శని వారం బాధ్యతలను స్వీకరించారు. గత మూడేళ్లుగా గురుకుల విద్యాలయానికి రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేకపోవడంతో విద్యాలయానికి చెందిన అధ్యాపకులే రీఛార్జ్ బాధ్యతలను నిర్వర్తిస్తూ వచ్చారు . తాజాగా రెగ్యులర్ ప్రిన్సి పాల్ బాధ్యతలను స్వీకరించడంతో విద్యాలయం మరింత అభివృద్ధి చెందడమే కాకుండా 10, ఇంటర్ ఫలితాలు కూడా ఆశాజనకంగా ఉండే విధంగా కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి అప్పారావు తెలిపారు. అంతకుముందు విద్యాలయానికి చెందిన అధ్యాపకులు, సిబ్బంది ప్రిన్సిపాల్ ను కలిసి పరిచయం చేసుకున్నారు. గురుకుల విద్యాలయాన్ని మరింత అభివృద్ధి చేసి ముందుకు నడిపించేందుకు అధ్యాపకులతో పాటు సిబ్బంది కలిసి రావాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అప్పారావు దిశా నిర్దేశం చేశారు.

## ముగిసిన యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం




**పూసపాటిరేగ, మే 31, మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో గత కొన్ని రోజులుగా ఎంపీడీవో రాధిక ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. చివరి రోజున నిర్వహించిన శిక్షణ కార్యక్రమం కి 500కు పైగా ఉద్యోగ సిబ్బంది హాజరై యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగాతో శారీరక , మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడుతుందని ఈ సందర్భంగా ఎంపీడీవో రాధిక పేర్కొన్నారు. అనంతరం యోగా ఉన్న కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 31, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై నేరుగా వారితో మాట్లాడి తెలుసుకున్నారు. హాస్పటల్ స్టాఫ్ రిజిస్టర్ మరియు మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో కావలసిన మందులను ముందుగానే ఇండెంట్ పెట్టుకోవాలని సిబ్బందికి సూచించారు. వస్తున్నది వర్షాకాలం కావున ఏజెన్సీలో జ్వరాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, వైద్యులు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని, అలాగే రోగులకు రిఫరెన్సులు తగ్గించి ఇదే హాస్పిటల్ లో వీలైనంతవరకు చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, లుంబేసు మాజీ సర్పంచ్ తోయక జమ్మయ్య తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 31, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలంలో తాడికొండ గ్రామానికి చెందిన తోయక గోపాల్, రామమ్మ, రాధిక దంపతులు ఆహ్వానం మేరకు తోయక వారి కల్యాణ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు చి. లక్ష్మణరావు, చి.ల.సౌ నందిని లను ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి, వారి భర్త అడ్డాకుల సన్యాసినాయుడు శనివారం ఆశీర్వదించారు. ఆమె వెంట తాడికొండ మాజీ సర్పంచ్ అడ్డాకుల కుసుమమ్మ, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్ తదితరులు ఉన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 31, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో కొండవీధిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రేపు ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లను సంబంధిత లబ్ధిదారులకు ఇస్తున్నామన్నారు. సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, ఎంపీడీవో సాల్మన్ రాజ్, కూటమి నాయకులు మహేశ్వర చిన్న, రాజేష్, మన్మధ, దివాకర్, దొర, సచివాలయ సిబ్బంది, కూటమి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక రోజు ముందే పింఛను పంపిణీ.!



- 200 నుంచి 4 వేల పింఛన్ పెంపు చంద్రబాబు ఘనతే.!
- దొంగ సారా డబ్బంతా తాడేపల్లి ప్యాలస్ కే .!
- వైయస్సార్ పై ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు ఆరోపణలు.!

**మెరకముడిదాం, మే 31, మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన గర్భాం లో శనివారం పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. గర్భాం గ్రామం లో జరిగిన ఈ పింఛన్లను కార్యక్రమానికి చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి. కళా వెంకట్రావు శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ను గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతీ నెలా ఉదయం 6 గంటలకే పంపిణీ చేసి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈరోజు గర్భాం పంచాయతీలో గల 1224 మందికి 51 లక్ష 16 వేలు రూపాయలు గౌరవ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరుగుతుందన్నారు. మండలంలో పింఛన్లు పంపిణీ విధానం పైన, మండల ప్రగతి పైన ఎంపీడీవో ఎమ్మెల్యే కళా వెంకటరావుకు ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కిమిడి. కళా వెంకట్రావు మాట్లాడుతూ, వైయస్సార్ పాలన పైన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైన తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు గర్భాం గ్రామంలో 1224 మందికి 51ఒక లక్ష 16 వేల రూపాయలు ఎన్టీఆర్ పింఛన్లను అందించుటకు గర్వంగా ఉందని ఈ ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. మండలంలో 9040 పింఛన్లు ఉన్నాయని అందుకుగాను మూడు కోట్ల 83 లక్షలు ప్రతి నెలా అందిస్తున్నామన్నారు. అలాగే చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో 37221 పింఛన్లు కు గాను 15 కోట్ల 88 లక్షలు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలలో 2 లక్షల 71 వేల పింఛన్లు గాను ప్రతినెలా 115 కోట్ల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో 62 లక్షల 95 వేల పెన్షన్లకు గాను ప్రతి నెలా 2718 కోట్ల రూపాయలను ప్రభుత్వము ప్రతి నెల మొదట తేదీ లోపల అందించడం చంద్రబాబు దార్శనీకానికి అద్దం పడుతుందన్నారు. ప్రస్తుతం భర్త చనిపోయిన వితంతువులకు పౌజ్ కోటా కింద కొత్తగా ఈ మండలానికి 175 పింఛన్లు మంజూరయ్యాయని, అందులో 26 పింఛన్లు గర్భాం కు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే రాష్ట్ర మొత్తం మీద వచ్చే నెలలో 79 వేల మందికి ఫౌజ్ కోటా కింద కొత్త పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో మొదట అనంతపురంలో 35 రూపాయలతో ప్రారంభమైన పింఛను ఈరోజు 4000 రూపాయల వరకు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. పేదల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకరోజు ముందుగానే పింఛను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఏడాది ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కొరకు 32 వేల 616 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారని తెలియజేశారు.

### వైయస్సార్ పార్టీ దొంగ పార్టీ! పగటి వేషాలు వేస్తుంది: ఎమ్మెల్యే కళా

ఇప్పుడు వైఎస్ఆర్ పార్టీ దొంగ వేషాలు వేస్తూ ప్రజల్లోకి వచ్చేందుకు తహ తహ లాడుతుందని ఎమ్మెల్యే కళా వెంకట్రావు ఎద్దేవా చేశారు. మేము బతికే ఉన్నామని చెప్పుకోవడానికి ఏదో ఒక నెపంతో జూన్ 4 వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగ నిరసనలు చేస్తారట, మీరంతా జాగ్రత్తగా ఉండండని చీపురుపల్లి శాసనసభ్యులు వెంకటరావు సభలో ఉన్న ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గడిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఐదు సంవత్సరం లు సర్పంచుల కు వచ్చిన డబ్బులను ఇష్టాను సారంగా వైయస్సార్ గవర్నమెంట్ దోచుకొని ఆ డబ్బుతో ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న ఎక్కువ శాతం వైఎస్ఆర్ సర్పంచులు ను వీధుల్లోకి తోలుతుందన్నారు. మా పార్టీ బతికే ఉందని నిరూపించు కోడానికి వీధిలోకి వచ్చి గొళ్ళు పెట్టండ ని జగన్మోహన్ రెడ్డి వీధుల్లోకి వైయస్సార్ పార్టీ నాయకులను ఉసుగలుపుతున్నారని, కళా వెంకట్రావు వైయస్సార్ పార్టీ పైన, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పైనా సభాముఖంగా తీవ్ర విమర్శలు చేశారు. వైయస్సార్ పాలనలో సారాయి తాగిన వాళ్ళు పిచ్చోలైపోయారు. కొందరికి కడుపు చెడిపోయింది. మరి కొందరికి గుండె మంటలు వచ్చాయి. ఇంకొందరికి కిడ్నీలు చెడిపోయాయి. జగన్ పాలనలో అలాంటివారికి విశాఖపట్నంలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసి 30 పడకల ఆసుపత్రిని కూడా ఏర్పాటు ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కింది అన్నారు. ఆ సారాతో వందల మంది చనిపోయారని మాజీ సీఎం జగన్ మోహన రెడ్డి పై విమర్శలు గుప్పించారు. అప్పట్లో ఆ దొంగసారా డబ్బంతా తాడేపల్లికి తరలించి ఆ డబ్బుతో ఇప్పుడు ప్రజలను మరో సారి మోసం చేసేందుకు వీధిలో నిరసనలు, ప్రదర్శనలు అంటూ వస్తున్నారని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు సెటైర్లు వేశారు. 1వ తేదీ సెలవురోజు అయితే, ముందు రోజే పంపిణీ చేయిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. మాజీ ఎంపీపీ కోట్ల మోతీలాల్ నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రానికి దశ దిశ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్య క్రమంలో లో మాజీ ఎంపీపీ తాడ్డి.సన్యాడినాయుడు ఎఎంసి అధ్యక్షులు తాడ్డి. చంద్ర శేఖర్, అభనుద్దేశించి మాట్లాడారు. మాజీ ఎంపీటీసీలు తాడ్డి శ్రీధర్ రావు , కోట్ల.కృష్ణ మూర్తి నాయుడులు ఎమ్మెల్యే కళా వెంకట్రావు సాలువులతో సత్కరించారు. జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే కళా వెంకట్రావు ప్రజల మనిషి అని ప్రశంసించారు. అయన సుదీర్ఘ రాజకీయ అనుభవం చీపురుపల్లి అభివృద్ధికి దోహదపడుతోందని అన్నారు. గత వైసీపీ పాలనలో ఆరాచక శక్తులు ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నారని విసినిగిరి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు తాడ్డి. సన్యాసినాయుడు, కోట్ల మోతీలాల్ నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, తాడ్డి. శ్రీధర్ రావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కె. ధనుంజయ్ ఉపాధ్యక్షులు, పి. సన్యాసినాయుడు, ఎంపీడీఓ గొర్లె. భాస్కరరావు, మండల రెవెన్యూ అధికారి ఆజూ రఫీ జాన్, మంచినీటి విభాగం ఏ.ఈ శివ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్, స్థానిక సర్పంచ్ గాబ్రియల్, ఈవో ఇద్దెబోని. విశ్వనాథం పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

# నేడు వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం: శంబంగి

**బొబ్బిలి, మే 31: మేజర్ న్యూస్:** ఆదివారం మధ్యాహ్నం 03:00 గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అధ్యక్షతన బొబ్బిలి నియోజకవర్గ వైసీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో జూన్ 4వ తేదీన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రాల్లో తలపెట్టిన "వెన్నుపోటు దినం" కార్యక్రమాన్ని ఉద్దేశించి మీతో చర్చించదలుచుకున్నారు.

కావున నియోజకవర్గంలో గల నాలుగు మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు,ఎంపీపీలు, జడ్పీటీసీలు,వైస్ ఎంపీపీలు,మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు,వార్డు ఇంచార్జ్ లు, ఎంపీటీసీలు, సర్పంచులు, బొబ్బిలి నియోజకవర్గ వైసీపీ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు,కార్యదర్శులు సెక్రటరీలు,కమిటీ సభ్యులు,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు,జేసిఎస్ కన్వీనర్లు,వైసీపీ ముఖ్య నాయకులు,ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని శంభంగి పిలుపునిచ్చారు.



# మారుమూల ప్రాంతాలకు తారు రోడ్లు నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయం



**గుర్ల, మే 31, మేజర్ న్యూస్:** జిల్లాలో మారుమూల పల్లెలను కూడా తారు రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యార్థం అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాయమని విజయనగరం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాజేష్ వర్మ గురువారంపల్లిగంగ్రేడు పంచాయితీ రాజుల పేటకు 55 లక్షల రూపాయలు ఉపాధి హామీ నిధులతో మంజూరైన బి టి రోడ్డు కు గురువారం కూటమి నాయకులు జిల్లా బిజెపి అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ, జంపన సూర్యనారాయణ రాజు,మజ్జి రామారావు,సర్పంచ్ పెనుమల శంకరయ్య మజ్జి ఆదినారాయణ రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు సమకూర్చడమే ప్రధాన లక్ష్యంగా ఈ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు.దశాబ్దాల తరబడి రోడ్డు కోసం ప్రయత్నాలు చేసి నప్పటికి, ఫలించ లేదన్నారు నేటికి బి టి రోడ్డు ఏర్పాటుకు కృషి చేసి ,రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే కళా వెంకటరావుకు,రాష్ట్ర బి సి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెన్నె సన్యాసి నాయుడుకు,జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరుముల రాజు కిరణ్ కుమార్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఈ సందర్బంగా రాజేష్ వర్మ మాట్లడుతూ గ్రామాల లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు.రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు.అభివృద్ధి కార్యక్రమాల లో గ్రామస్తులు అందరూ భాగస్వామ్యం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బాడంగి, మే 31, మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాలలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో తక్కువ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహసిల్దార్ కే సుధాకర్ అన్నారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు గ్రామ అధికారులు గ్రామ పెద్దలు తదితరులు భారీ వర్షాలు పడేటప్పుడు ఎలాంటి అనర్థాలు జరుగకుండా పంట పొలాలు, విద్యుత్ స్తంభాలు, రహదారుల వద్ద జాగ్రత్తలు పాటించాలని దీనిపై ప్రజలకు గ్రామాల్లో దండోరా వేసి చైతన్య పరచాలని ఆయన అన్నారు భారీ వర్షాలు పడేటప్పుడు ప్రజలు తగిన అవసరమైతే మాత్రమే బయటకు రావాలని, గుట్టలు, చెరువులు కాలువలు వంటి ప్రమాదకరం అయినవి దాటేటప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ఏర్పాట్లను చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు సహకరించాలని, అధికారుల సూచనలు ఖచ్చితంగా పాటించాలని ఉరుములు మెరుపులకు చెట్లు కింద ఉండకూడదని ఆయన సూచించారు

## ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేసిన జడ్జి



**బాడంగి, మే 31, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న బీసీ, ఎస్సీ ప్రభుత్వ వసతి గృహాలను జూనియర్ సివిల్ జడ్జి ఎం. రోహిణి రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా ఆమె రెండు వసతి గృహాలు ను పరిశీలించారు తదుపరి సౌకర్యాలపై మౌలిక వసతులు పై ఆయా వసతిగృహాలు వార్డులను అడిగి తెలుసుకున్నారు ఎస్సీ వసతి గృహం మరమ్మత్తులకు ప్రభుత్వము 23 లక్షల రూపాయిలు నిధులు కేటాయించిందని రెండు రోజుల్లో వాటి పనులు జరిగే అవకాశం ఉందని ఎస్సీ హెచ్ డబ్ల్యు ఓ రాంబాబు జడ్జి గారికి తెలిపారు పనులన్నీ పూర్తి అయిన తర్వాత ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలుపమని ఆమె అన్నారు బీసీ వసతి గృహానికి గతంలో ఐదు లక్షల రూపాయలతో చిన్నచిన్న మరమ్మత్తులు చేశారని ఇంకా చాలా సమస్యలు ఉన్నాయని బీసీ హెచ్ డబ్ల్యు ఓ దాసు జడ్జి గారికి తెలియపరిచారు వసతి గృహం పైకప్పు ఫ్లోరింగ్ చేయాలని కిటికీలు, గచ్చులు, వంటకాలు ఉంచడానికి అరమరలు, విద్యార్థులు భోజనాలు చేయడానికి టేబుల్స్ విద్యుత్తు పరికరాలు ఫ్యాన్లు, లైట్లు, వసతి గృహానికి పెయింటింగు తదితర సౌకర్యాలు కల్పించాలని జడ్జి గారికి వార్డెన్ తెలియపరిచారు ఎంపీ నిధులతో విద్యార్థులకు మంచాలు ఇచ్చారు కానీ పరుపులు ఇవ్వలేదని ఆయన అన్నారు ఈ సందర్భంగా జడ్జి రోహిణి రావు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో మెనూలో ఉండేలా నాణ్యమైన ఆహారమును విద్యార్థులకు అందించాలని మీరంతా సమయపాలన పాటించాలని సంస్థల నిర్వహణ పట్ల అధికారులకు సూచనలును జడ్జి గారు ఇచ్చారు విద్యార్థుల విద్యా అభ్యాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించాలని ఆమె తెలిపారు

## మంత్రి సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపిన మండల టిడిపి



**మక్కువ, మే 31,(మేజర్ న్యూస్) :** రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి మండల టిడిపి అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో శనివారం నాడు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. మహానాడు వేదికపై మక్కువ మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు కి ప్రసంగించేందుకు అరుదైన అవకాశం మంత్రి గుమ్మడి సంధ్యారాణి కల్పించారు. ఈ నేపథ్యంలో మహానాడు వేదికపై సాలూరు నియోజకవర్గంలో గల మక్కువ మండలాన్ని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చి విధంగా తమ గళాన్ని వినిపించిన మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు ప్రసంగం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు అనేకమంది తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను ఆకట్టుకున్నారు. ఇందుకు అవకాశం కల్పించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి మక్కువ మండల నాయకులు కృతజ్ఞతాభావంతో అభినందనలు తెలుపుతూ.. ఘనంగా సన్మానించారు. పార్టీ కార్యకర్తలకు ప్రోత్సాహం కల్పించే దిశగా మంత్రివర్యులు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు, నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పని చేస్తూ.. నాయకులు చేత పని చేయిస్తున్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదర్శ నీయులని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులతో సహా పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులను కార్యకర్తలను ఎన్నడూ విస్మరించడం జరగదని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో నూటికి నూరు శాతం విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆమె సూచించారు.

## ముగిసిన ఐదు రోజుల యోగాంధ్ర శిక్షణ కార్యక్రమం



**లక్కవరపుకోట, మే 31: మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ స్కూల్లో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న యోగాంధ్ర శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది ఐదు రోజులుగా వివిధ రకాల యోగాసనాలను ట్రైనర్లు నేర్పించుగా వీటిని మండల ఎంపీడీవో ఎస్ అప్పారావు అలాగే తహసిల్దార్ తాసిల్దార్ ప్రసాద్ రావులు పర్యవేక్షించారు ముగింపు సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యోగానంద శిక్షణ ద్వారా ఐదు రోజుల్లో అనేక రకాల యోగా ఆసనాలను నేర్చుకోవడం జరిగిందని వీటి ద్వారా మానసిక ప్రశాంతతకు సంబంధించి యోగాలో ఉన్నటువంటి మేలుకొని నేర్చుకోవడం జరిగిందని రోజుకు ఈ యొక్క యోగాసనాలను ప్రతి ఒక్కరూ అభ్యసించినట్లయితే వారికి అనేక రగ్మతలు తొలగి సంపూర్ణ ఆరోగ్యం వసమవుతుందని అన్నారు భారతీయ సనాతన ధర్మంలో మార్పులు చేసిన తపస్సుకు యోగగా మనం పేర్కొనవచ్చని అనేక సంవత్సరాలు చేయడం ద్వారా వారు అనేక విధాల శక్తులను మానసిక ప్రశాంతతను సంతోషాన్ని పొందగలిగారని ఐదు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఆయా సచివాలయ పరిధిలో ఒక్కొక్క ఉద్యోగి 50 మందికి ఈ యొక్క శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని ఈ విధంగా యోగాను నేర్చుకొని ప్రశాంతతను ఆరోగ్యాన్ని పొందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ యొక్క యోగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు దీని వల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ట్రైనర్లు అల్తీ శ్రావణి పుట్ట మనీష్ లను చక్కటి శిక్షణ అందించినందుకు ఎంపీడీఓ తహసీల్దార్ ఎస్ ఐ ఇతర అధికారులుట్రైనర్లను ఘనంగా సన్మానించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అహిల్యాబాయ్ జయంతి వేడుకలు



**గరుగుబిల్లి, మే 31, మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద పవిత్రమూర్తి అహిల్యాబాయ్ హోల్కర్ 300 వ జయంతి వేడుకలు గరుగుబిల్లి మండల అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావు మాట్లాడుతూ అహలియా భాయ్ హోల్కర్ జీవిత విశేషాలు, పాలన నైపుణ్యం మరియు సేవా నాయకత్వం సుపరిపాలన మరియు దూరదృష్టి విధానాలు, సమకాలీన భారత్ కు స్ఫూర్తిదాయకమన్నారు. సేవ ధర్మ పరిరక్షణ ఆధ్యాత్మిక కృషి గురించి మరియు న్యాయం సామా జిక సంస్కరణలో మహిళా సాధికా రిక విధానాలు గురించి అహిల్యా బాయ్ కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆమె పేరిటశక్తి పురస్కా రాన్ని నెలకొల్పారని తెలిపారు. ఇండోర్ లోని విమానాశ్రయానికి దేవి అహల్యాబాయ్ హోల్కర్ విమానా శ్రయంగా నామకరణం చేశారని తెలి పారు. ఈకార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కొత్తకోట తిరుపతిరావు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ నాయుడు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గొర్ల బానోజీరావు, కొమరాడ మండ ల అధ్యక్షులు ద్వారపురెడ్డి సురేష్, మండల మాజీ అధ్యక్షులు తుమ్మ గుంట శంకర్రావు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అందరి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

### నూతన మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి,మే 31: మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే బేబినాయన,బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు,అధికారి మరియు ప్రతిపక్ష కౌన్సిలర్ లు సహకారం తో మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేస్తానని నూతన మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత పరిపాలన తో మున్సిపల్ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. తనకు ప్రతి ఒక్కరూ సహాయం సహకారాలు అందజేయాలని కోరారు. తన హయాంలో స్వచ్ఛమైన పరిపాలన అందజేస్తానని తెలిపారు. అనంతరం ఎజెండా లో పొందుపరిచిన పలు అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి సమాధానం చెప్పారు.

## తైక్వాండో పోటీలకు 200 మంది క్రీడాకారులు హాజరు

### పోటీలను ప్రారంభించిన బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి





**బొబ్బిలి మే 31: మేజర్ న్యూస్:** బొబ్బిలి తైక్వాండో క్లబ్ అధ్యక్షులు మరియు బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ బేబి నాయున సహకారంతో శనివారం జిల్లా స్థాయి తైక్వాండో నిర్వహించడం జరిగింది. ఈ జిల్లాస్థాయి టైక్వాండో పోటీలకు సుమారు 200 మంది క్రీడాకారులు పార్వతిపురం,విజయనగరం, రామభద్రపురం గరివిడి నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి ప్రారంభించారు. ఈ జిల్లా స్థాయి పోటీల్లో, విజయనగరం మొదటి స్థానం బొబ్బిలి ద్వితీయ స్థానం స్థానం సాధించగా అంతేకాకుం పార్వతీపురం తృతీయ స్థానం సాధించారని బొబ్బిలి టైక్వాండో కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు. ఈ టైక్వాండో పోటీలు విజయం జిల్లా టైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ సిహెచ్ వేణుగోపాలరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కోచ్ తెలిపారు. ఈ జిల్లా స్థాయి తైక్వాండో పోటీలకు ముఖ్య అతిథులుగా , బొబ్బిలి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ శరత్ బాబు, బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి రామలక్ష్మి, నంబియర్ వేణు, షుగర్ కేన్ సొసైటీ చైర్మన్ సబ్బాన శ్రీనివాస్ రావు, బొబ్బిలి సబ్ ట్రెజరీ అధికారి శ్రీ వెంకట పద్మనాభం, శ్రీ డాక్టర్ దివాకర్,శ్రీ అభిమాని రెడ్డి రాజగోపాల్ రావు, అభిమాని ఫౌండేషన్ శ్రీ సుంకర్ సాయి రమేష్, రాష్ట్ర మరియు జిల్లా టైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ సిహెచ్ వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా నిమ్మక గోపాల్



**గుమ్మలక్ష్మీపురం, మే 31 (మేజర్ న్యూస్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నిమ్మక గోపాల్ ను మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్ సిఫార్సుల మేరకు వైసిపీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా నిమ్మక గోపాల్ మాట్లాడుతూ, కురుపాం నియోజవర్గంలో పుష్ప శ్రీవాణి అండదండలతో వైసిపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పుష్ప శ్రీవాణి, పరీక్షిత్ రాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రమణ వ్యక్తిత్వంతోనే ఇంతటి ఆదరణ



**పాలకొండ ,మే 31, మేజర్ న్యూస్:** ఉద్యోగం చిన్నదైనా వెంకటరమణ మంచి వ్యక్తిత్వం కలిగి ఉండడం ద్వారా ఇంతటి ఆదరణ సాధ్యమైందని స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ నాగభూషణం అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో వెంకటరమణ పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ తో తన అనుభవాలను పంచుకున్నారు. సకాలంలో ఆసుపత్రికి వచ్చి సమయం తో పని లేకుండా కేవలం ఆసుపత్రికి వచ్చిన రోగులకు సేవలు అందించడం.. ఈ విధంగా పనిచేసే వ్యక్తులను తన అనుభవంలో చూడలేదని చెప్పారు. ప్రభుత్వవైద్య విభాగంలో ఈ విధమైన సేవా గుణం కలిగిన వ్యక్తి ఉండడం ఎంతో ఆనందించదగ్గ విషయమని, అలాగే నేడు ఆయన పదవీ విరమణ బాధాకరమన్నారు. అలాగే డాక్టర్ చిరంజీవి, డాక్టర్ రవీంద్ర కుమార్ తో పాటు ఆసుపత్రి సిబ్బంది, కుటుంబీకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వెంకటరమణకు భరోసాగా నిలిచారు.

## మలేరియా, డెంగ్యూ కేసులు నివారణకు చర్యలు చేపట్టాలి



**పార్వతీపురం, మే 31, మేజర్ న్యూస్ :** పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో మలేరియా, డెంగ్యూ కేసులు లేకుండా నివారణకు చర్యలు చేపట్టాలని ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం తన ఛాంబరులో వైద్యులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్బంగా పీఓ మాట్లాడుతూ ఐటీడిఏ పరిధిలో మలేరియా మరియు డెంగ్యూ కేసులు ఉండరాదని, వాటి నివారణకు పూర్తి చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు తెరిచిన వెంటనే విద్యార్థులందరికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఐఎంఆర్, ఎంఎంఆర్ మరణాల రేటుని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పీఓ తేల్చి చెప్పారు. ఈ విషయంలో వైద్యాధికారులందరు ప్రత్యేక శ్రద్ద చూపాలని స్పష్టం చేశారుఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె.వి.ఎస్. పద్మావతి, జిల్లా మలేరియా అధికారి వై.మణి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం.వినోద్ కుమార్,ఎనిమిది మండలాలకు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవలే ఉద్యోగులకు గుర్తింపునిస్తాయి: బాల



**గరుగుబిల్లి ,మే 31, మేజర్ న్యూస్:** ఉద్యోగులకు పదవీవిరమణ తప్ప దని.... అయితే వారు పనిచేసిన సమయంలో అందించిన సేవలే మంచి గుర్తింపు నిస్తాయని మండల తహసిల్దార్ పి బాల అన్నారు.మండ ల తహసిల్దార్ కార్యాలయంలో ఉప తహసిల్దార్ గా పనిచేస్తూ శనివారం పదవీ విరమణ చేసిన బూరాడ సుందరరావును మండల తహసి ల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితోపాటు గ్రామ రెవెన్యూ అధికారులు ఘనంగా సన్మానించా రు.ఈమేరకు పదవీ విరమణ చేసిన ఉప తహసిల్దార్ బూరాడ సుందర రావుకు మండల తహసిల్దార్ పి బాలతోపాటు,గ్రామ రెవెన్యూ అధి కారులు, తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన సమావేశంలో తహసిల్దార్ పి బాల మాట్లాడుతూ ఉద్యోగము అనేది ఒక బాధ్యత మాత్రమేనని ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన సమయంలో ప్రజలకు అందించిన సేవలే మంచి గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు.మండల రెవెన్యూ పరిశీ లకులు ప్రసాదరావు మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన ఉప తహసి ల్దార్ బూరాడ సుందరరావు తన ఉద్యోగ బాధ్యతలను ఎంతో బాధ్య తగా నిర్వహించారని ఈసందర్భం గా పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు తాతా రవికుమార్, ఉద్దవోలు కరుణాకర రావు, మాదలింగి ధనుంజయరావు, మండంగి గౌరీశంకర్రావు,కె రాఘవ రావు,అల్లువాడ బుచ్చిబాబు, జి బాలబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి తిరు వీధి ఉత్సవం



**పాలకొండ మే 31 మేజర్ న్యూస్:** పట్టణం లో దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి ఉత్సవాలు శనివారంతో ముగిసాయి చివరి రోజు వేడుకగా జరిగింది ఉత్సవ మూర్తిని ఒంటివాహనంపై ఊరేగించారు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలు గత పది రోజులుగా ఉత్సవ కమిటీ సభ్యులు పాలవలస దవళేశ్వరరావు, గంగునాయుడు,గోవిందరావు, మధు,విజయ్ భాస్కర్ తదితర సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

## పెన్షన్‌లు పంపిణీలో సీతంపేట మొదటి స్థానం



**సీతంపేట మే 31 మేజర్ న్యూస్ :** శనివారం పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో సీతంపేట ఏజెన్సీ మండలంలో 7601 పెన్షన్ దారులకు 31.27లక్ష లు పంపిణీ జరిగి మన్యం జల్లాలో మొదటి స్థానం దక్కిందని డిప్యూటీ ఎంపిడిఓ రామకృష్ణ తెలిపారు. మొత్తం 7843పెన్షన్ దారుకు 32.40లక్షలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. మొదటి రోజు 7601మంది పెన్షన్ పంపిణీ జరిగిందన్నారు.

## ఇది పేదల ప్రభుత్వం: మల్లికి నాయుడు



**గుర్ల, మే 31, మేజర్ న్యూస్:** అర్హులైన పేదలందరినీ ఆదుకుంటామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లికినాయుడు అన్నారు.కొండగంద్రేడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పింఛన్ల అందజేయాలన్నారు. ఈ సందర్భంగా కిమిడి రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ..జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో.ఒక రోజు ముందస్తుగానే రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు ప్రభుత్వం ఫించన్లు పంపిణీ చేస్తోందని రాష్ట్రంలో ప్రతి నెలా క్రమం తప్పకుండా దాదాపుగా 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తున్నామని అన్నారు జూన్ నెల నుంచి కొత్తగా దాదాపు 71 వేల మంది లబ్ధిదారులకు స్పౌజ్ పింఛన్లు ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇది ప్రజల శ్రేయస్సు.. సంక్షేమం కాంక్షించే.. మంచి ప్రభుత్వం అని సగర్వంగా తెలియజేస్తునట్లు ఆయన తెలిపారు. రాము నాయుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పది వేల రూపాయలు అందజేత



**సీతంపేట మే 31 మేజర్ న్యూస్:** సిమి గ్రామపంచాయతీ రాయమానుగూడ గ్రామానికి చెందిన సవర దశమయ్యా గారికి శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో డయాలసిస్ విభాగానికి చెందిన పదివేల రూపాయలు ఎపిడిఓ బిబి మిశ్రా స్థానిక నాయకులు ,పెస కమిటీ సభ్యులు మరియు సచివాలయం సిబ్బంది సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది

## సత్యనారాయణ సేవలు ప్రశంసనీయం



**సీతానగరం మే 31 మేజర్ న్యూస్:** గ్రామీణ నీటి సరఫరా విభాగం గ్రేడ్ వన్ మెకానిక్ సత్యనారాయణ సేవలు ప్రశంసనీయమని ఈఈ జీ ప్రభాకర్ రావు అన్నారు. సిబ్బంది పెద్దలు ఘనంగా సత్కరించారు. అనంతరం శనివారం ఉద్యోగ విరమణ సభలో ఈఈ మాట్లాడుతూ సత్యనారాయణ విధినిర్వహణలోనూ అధికారులతోనూ సామరస్యంగా అంకితభావంతో తన విధిని నిర్వర్తించుకునేవారన్నారు అలాగే ప్రజలతోనూ ప్రజాపతినిధులతోనూ స్నేహభావంగా ఉండేవారిని ఆయన కొనియారాడు తన జీవితం మంచి గా ఉండాలని అలాగే తన సూచనలు సలహాలు అందించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఈ కే నాగేశ్వరరావు. కురపం డివిజన్ అలాగే పార్వతీపురం ఆర్డబ్ల్యూసిడిఈ హనుమంతరావు .సీతానగరం ఎంపీడీవో ఎం ఎం ఎల్ ఎన్ ప్రసాద్ .ఈవో పి ఆర్ కేకే కుమార్ వర్మ. ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది రిటర్న్ ఎండిఓ కామేశ్వరరావు. పణుకుపేట సర్పంచ్ శ్రీహరి నాయుడు పద్మావతి కుటుంబ సభ్యులు .ఎంపీపీ బి రమణమ్మ శ్రీరాములు నాయుడు. జడ్పిటిసి ఎం బాబ్జి మండల పరిషత్ సిబ్బంది కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు పాల్గొన్నారు.

## క్రీడలతో వ్యక్తిలో క్రమశిక్షణ అలవడుతుంది

### - క్రీడలకు ప్రభుత్వ సహకారం లభిస్తుంది

### - ప్రపంచ పటంలో క్రీడల్లో విశాఖ తన స్థానాన్ని పదిలం చేసుకుంటుంది



**విశాఖపట్నం, మే 31, మేజర్‌న్యూస్:** క్రీడలతో వ్యక్తిలో క్రమశిక్షణ అలబడుతుందని తద్వారా వారు సమాజానికి అత్యుత్తమ మానవ వనరులుగా నిలుస్తారని పలువురు శాసనసభ్యులు అన్నారు. శనివారం సాయంత్రం మద్దిలపాలెంలోని కళాభారతి ఆడిటోరియంలో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీగా ఎంపికైన డాక్టర్ డి. భగీరథ కుమార్, ఐ సి ఏ ఐ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన డి.ప్రసన్న కుమార్ ల సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యుల గణబాబు మాట్లాడుతూ క్రీడలకు ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తామని అన్నారు. ప్రపంచ పటంలో క్రీడల్లో విశాఖ తన స్థానాన్ని పదిలం చేసుకుంటుంది అని అన్నారు. యువత విద్యతోపాటు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. తద్వారా రాష్ట్రానికి, దేశానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం సాధ్యపడుతుందని అన్నారు. నగరానికి చెందిన భగీరథ కుమార్, ప్రసన్నకుమార్ లు జాతీయస్థాయిలో ఉన్నత పదవులను అందుకోవడం నగరానికి ఎంతో గర్వకారణం అని అన్నారు. విశాఖ నగరానికి, తాము చేపట్టిన పదవులకు మరింత పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష అన్నారు. ఉన్నతంగా ఎదిగిన ఇటువంటి వ్యక్తులను సన్మానం చేయడం వలన చిన్నారుల్లో స్ఫూర్తిని పెంపొందించడం సాధ్యపడుతుందని అన్నారు. చిన్నారుల విజయం వెనుక తల్లిదండ్రుల కృషి ఉంటుందన్నారు. అనంతరం భగీరథ కుమార్, ప్రసన్న కుమార్ లను సత్కరించారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ చంద్ర, కార్యదర్శి శీలం లక్ష్మణ్, ఏపీ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి తామస్ అయ్య, కళాభారతి కార్యదర్శి డాక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వల్ల తగరపువలస-సామియ్యవలస రహదారి దుర్భర స్థితి

### - వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు



**భీమునిపట్నం, మే 31, మేజర్‌న్యూస్:** తగరపువలస-సంగివలస నుంచి సామియ్యవలస వెళ్లే ప్రధాన రహదారి వర్షాల కారణంగా దుర్భర స్థితికి చేరుకుంది. రోడ్డు పొడవునా గుంతలు, మట్టిబారిన మార్గం వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ప్రతిరోజూ ప్రయాణించే ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు ఈ పరిస్థితుల వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గ్రామస్థులు సంబంధిత అధికారులను పలు మార్లు కోరినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. వర్షాకాలం ప్రారంభంలోనే రహదారి ఈ స్థితికి చేరుకోవడం భవిష్యత్తులో మరింత సమస్యలకు దారి తీసే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జన్మదినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, మే 31, మేజర్‌న్యూస్:** సూపర్ స్టార్ కృష్ణ గారి 82వ జయంతి వేడుకలు విశాఖ సిటీ వైడ్ కృష్ణ అండ్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ సరస్వతి పార్క్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ముం దుగా తమ అభిమాన హీరో కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పరస్పరం తినిపించుకొని అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం పేదలకు వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టారు. చలనచిత్ర పరిశ్రమకు హీరో కృష్ణ చేసిన సేవలను నెమరువేస్తూ.. ఈరోజు 70%ఎఎ%, కలరింగ్ స్కోప్, జేమ్స్ బాండ్, కౌబాయ్ వంటి చిత్రాలు తీసుకొచ్చి ఒక ఒరవడి సృష్టించిన వ్యక్తి సూపర్ స్టార్ కృష్ణ అని అభిమానులు కొనియాడారు. ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా తమ అందరి అభిమాన హీరో సూపర్ స్టార్ ఘట్టమనేని శివరామకృష్ణ జయంతి సందర్భంగా ఆయనకు ఘనమైన నివాళిని తెలిపారు. సూపర్ స్టార్ కృష్ణ అభిమానులు గుండెల్లో ఎప్పుడూ బ్రతికే ఉంటారన్నారు తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తన పేరును సువర్ణ అక్షరాలతో లిఖించుకున్నారు అని కొనియాడారు. రాజకీయాల్లో కూడా పార్లమెంట్ సభ్యునిగా తనదైన ముద్రను వేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఎనలేని కీర్తి తీసుకొచ్చిన ముద్దుబిడ్డ సూపర్ స్టార్ కృష్ణ జ్ఞాపకాలు గుర్తులు తలవని రోజు లేదని అన్నారు. ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోయే కృష్ణ ఆయన నిజ జీవితంలో కూడా సూపర్ స్టార్ అని అన్నారు. ఈరోజు తండ్రిని మించిన తనయుడిగా మహేష్ బాబు కాని వారి కుమార్తె సితార చేస్తున్న సహాయ కార్యక్రమాలు కుటుంబ వారసత్వంగా తమ సేవ నిరూపిస్తున్నాయి అన్నారు. సూపర్ స్టార్ కృష్ణ భౌతికంగా మన మధ్యలైనప్పటికీ సినిమాలతోనూ వ్యక్తిత్వంతోను ఎప్పుడు అభిమానులు గుండెల్లో ఉంటారన్నారు అటువంటి మహనీయులను స్ఫూర్తితో భావితరాలకు తెలియజేసే విధంగా ప్రతి ఏడాది ఆయన జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తామని మన్యాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డొప్ప రమణ, కాకి సోంబాబు, మన్యాల శ్రీనివాస్ , జోరేగల గణేష్, బోధలపాటి ఉమామహేష్, అర్జి శంకర్రావు అక్కరబోయిన శ్రీనివాస్ , నీలాపు శ్రీనివాస్ రావు , నమ్మి గణేష్ ,వెంకట్రావు ,రాజు , కేబుల్ శ్రీను తోపాటు అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత మహిళను 97 లక్షలు మోసం చేసిన

## రౌడీ షీటర్ అప్పలనాయుడు, అతని భార్య అరెస్ట్

**ఆనందపురం, మే 31, మేజర్‌న్యూస్:**ఆనందపురం పోలీసులు స్టేషన్ పరిధిలో దళిత మహిళను 97 లక్షలు మోసం చేసి, భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా మాయ మాటలు చెప్పిన రౌడీ షీటర్ మీసాల అప్పలనాయుడు మరియు అతని భార్య శ్రీదేవిని శనివారం అరెస్టు చేశారు. బాధితురాలిపై దాడికి పాల్పడ్డట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. విశాఖపట్నం రామ్ టాకీస్‌కు చెందిన కుంచంగి లక్ష్మి (55) అనే మహిళ 2000వ సంవత్సరంలో చందక పంచాయతీ పరిధిలో 30 సెంట్ల భూమిని కొందరు మధ్యవర్తుల సాయంతో కొనుగోలు చేశారు. అప్పటికే ఆనందపురం గ్రామానికి చెందిన మీసాల అప్పలనాయుడు నకిలీ పత్రాలతో భూమిని తనదిగా చూపించి, విడతలుగా లక్ష్మి నుండి 97 లక్షలు తీసుకున్నాడు. భూమిని రిజిస్ట్రేషన్ చేయించమని కోరితే, మాయ మాటలు చెబుతూ తప్పించుకుంటూ వచ్చాడు. చివరికి ఆమెపై దాడికి కూడా దిగాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పలనాయుడు మరియు అతని భార్య శ్రీదేవిని అరెస్ట్ చేసి భీమిలి 15వ అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అతని కుమారుడు దినేష్ , అక్క సుంకరి అప్పలరాము లకు స్టేషన్ బెయిలు మంజూరైంది. ఈ కేసును ఎసిపి అప్పలరాజు ఆధ్వర్యంలో ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మానవ హక్కుల పరిరక్షణ కు కృషి చేస్తా

### - జాతీయ కార్యదర్శి భాగం



**భీమునిపట్నం, మే 31, మేజర్‌న్యూస్:** రాజకీయ రంగం లో అయినా సమాజ సేవలో అయినా మంచి చేయడంలో ముందు ఉండాలనే సిద్దాంతాలు నేర్పిన తన గురువు బోని బంగారు నాయుడు బాటలోనే నడుస్తానని జాతీయ కార్యదర్శి స్వాతి సుధాకర్ అన్నారు. ఇంటర్నేషనల్ హ్యుమన్ రైట్స్ లీగల్ సర్వీస్ కౌన్సిల్ జాతీయ కార్యదర్శి గా పదవి పొందుకున్న అనంతరం శనివారం జాతీయ చైర్మన్ ప్రొఫెసర్ డా.గోపి నాయక్ జాతీయ వర్కింగ్ చైర్మన్ ఓరుగంటి సుబ్బారావు ఆశిస్సులతో జాతీయ కార్యదర్శి గుర్తింపు కార్డు తో పాటు దృవీకరణ పత్రమును తన ప్రియతమ నేతలైన విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ (భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త) అయిన మజ్జి శ్రీనివాసరావు అలాగే పద్మనాభం మండల పరిషత్ అధ్యక్షులు మద్ది రాంబాబు చేతులు మీదుగా భాగం స్వాతి సుధాకర్ అందుకోవడం జరిగింది.

## మధురవాడ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక



**మధురవాడ, మే 31, మేజర్‌న్యూస్:** మధురవాడ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం భీమిలి సమీపంలోని అనిల్ ప్రసాద్ అతిథి గృహం ఆవరణలో విజయవంతంగా నిర్వహింపబడింది.గ్రేటర్ విశాఖ భీమిలి నియోజకవర్గం పరిధిలోని మధురవాడ కేంద్రంగా పీఎం పాలెం,కొమ్మది పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులందరూ కలిసి ఏకగ్రీవంగా నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా మధురవాడ మీడియా నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా అద్దంకి సాంబశివరావు,నూతన కమిటీ అధ్యక్షులుగా తమ్మినీడి శ్రీనివాస్,కార్యదర్శిగా బసన బోయిన ఆనంద్ రావు, కోశాధికారిగా కొయ్య తోట రామునాయుడు, ఉపాధ్యక్షులుగా నాగోతి నరసింహ నాయుడు, పోలిమాటి సునీల్ కుమార్, సంయుక్త కార్యదర్శిలుగా కెల్లా అభిరామ్,బాలుపాత్రో, కార్యనిర్వాహక సభ్యులుగా రాజేష్ , నేమల అనీష్ కుమార్, గొంతిని హరికృష్ణ,గదిలి శ్రీనివాస్, పిల్లా చిన్ని ,కోరగంజి ధర్మారావు,నాగోతి కుమార్ రాజా లను నూతన కమిటీ సభ్యులుగా నియమింప బడ్డారు. ఈసందర్భంగా మధురవాడ పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న తోటి విలేకరులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన కమిటీని అభినందించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మధురవాడ ప్రాంతంలో పనిచేస్తున్న విలేకరులందరూ ఐక్యమత్యంగా కలిసి ఒక నూతన కమిటీగా ఏర్పడడం సంతోషించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా ప్రస్తుతం మధురవాడ ప్రాంతం లో విధులు నిర్వహిస్తున్న విలేకరుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమ అభివృద్ధికై, లక్ష్యాలను నెరవేర్చే దిశగా నిరంతరం పాటుపడుతూ సమిష్టి కృషితో పని చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం

### -మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**ఆమదాలవలస, మే 31, మేజర్‌న్యూస్:** మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా పేదలకు వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమని పాలకొండ సబ్ ఇన్స్పెక్టర్ బీవీ రమణ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో చిట్టెమ్మ క్వాటర్స్ లో ఉన్న మెండ విమలమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో జేమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఎస్సై రమణ, కోరమండల్ ఫర్టిలైజర్ మేనేజర్ పృథ్వీలాల్ బెహరా ప్రారంభించార. అందరికీ ఆరోగ్యం అందించడానికి ప్రతి ఏడాది ఈ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను అభినందించారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత సాధారణ వ్యాధులు, కంటి వ్యాధుల వైద్య శిబిరం, షుగర్ వ్యాధులపై, కె. వి. వి.డెంటల్ హాస్పిటల్, ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహించడంతో వందమంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేమ్స్ వైద్యులు వివేక్, ఈశ్వరరావు, పిఆర్వో త్రినాధరావు, అసిస్టెంట్ మేనేజర్ రాజేశ్వరరావు, సంస్థ అధ్యక్షులు మెండ శ్రీనివాస్ రావు, సెక్రటరీ శంకర్ ప్రసాద్, పాస్టర్లు విజయ్ కుమార్, శ్యాం, జార్జ్ ముల్లర్, ఆశీరకుమార్, పాల్, కృపరావ్ మాస్టర్, అశోక్, రమణ, కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు కూటమి ప్రభుత్వం అండ



**ఆమదాలవలస, మే 31, మేజర్‌న్యూస్:** లబ్ధిదారులు ఇంటికే వెళ్లి పెన్షన్ అందించి వారి కళ్ళల్లో ఆనందాన్ని కూటమి ప్రభుత్వం నింపుతుందని టిడిపి డాక్టర్స్ సెల్ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చాపర సుధాకర్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో 17వ వార్డు పూజారిపేటలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. కుటుంబంలో భర్తకు పెన్షన్ వచ్చి ఆ భర్త మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్ బదిలీ చేసే విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీనివలన అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల అందేలా కృషి చేస్తుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, సామాజిక పింఛన్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ,అర్హులయిన వారికి నెల మొదటి తేదీనే నేరుగా పింఛను అందించడంతో ఈ ప్రభుత్వం తమ వెంట ఉందన్న భరోసా, ధైర్యం, నమ్మకం వారికి కలుగుతున్నాయని అన్నారు. ఇటీవల కడపలో నిర్వహించిన మహానాడు పై ప్రజలకు అవగాహన కల్పించారు. మహానాడులో ప్రతిపాదించిన ఆరు హామీలపై వివరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి సాగు పత్రాలు ఉన్న వారికే పథకాలు



**మెలియాపుట్టి, మే 31, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం గోకర్ణపురం ,గోప్పిలి రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి మరియు రెవెన్యూ సిబ్బంది కౌలు రైతులకు అవగాహన సదస్సులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ .దానకర్ణుడు మాట్లాడుతూ....కౌలు చేస్తున్న రైతులు గ్రామ రెవెన్యూ అధికారికి/గ్రామ వ్యవసాయ సహాయకులకు దరఖాస్తు చేసుకుని భూమి సాగు హక్కు పత్రం పొందవచ్చునని తెలియజేశారు. భూమి సాగు హక్కు పత్రం పొందిన రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ నుండి అందించే పథకాలు అందుతాయన్నారు. భూమి సాగు పత్రం 11 నెలలు కాలపరిమితి ఉంటుంది అని తెలిపారు. భూ యజమానులు కౌలుదార్ రైతులకు సహకరించి కౌలు రైతులకు భూమి సాగు హక్కు పత్రాలు పొందే విధముగాస సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ రవి, కూటమి నాయకులు ఢిల్లీ రావు, వాసు ,రవి, వీఆర్వో సింహాచలం, నరేష్, వాసు రైతులు పాల్గొన్నారు.

## బంటుపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి



**రణస్థలం, మే 31, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం బంటుపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ ఐఏఎస్ పాల్గొన్నారు. వీరికి విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు హెచ్ఎం నియోజకవర్గం ఎమ్మెల్యే నడికుడి ఈశ్వరరావు బంటుపల్లి పంచాయతీ సర్పంచ్ రజనీఎన్ఈఆర్ సాదర స్వాగతం పలికారు. ప్రిన్సిపల్ సెక్రటరీ చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు చేతుల మీదుగా మొక్కలు నాటారు. రణస్థలం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం పంచాయతీ సర్పంచ్ పిన్నింటి వెంకట బానోజీ నాయుడు ప్రిన్సిపల్ సెక్రటరీకి పంచాయతీలు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పంచాయతీలో ఎన్నికల అవ్వని పంచాయతీలో నిధులు కోసం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పంచాయతీలో ఎన్నికల అవ్వని పంచాయతీలో నిధులు కోసం మరియు 15వ ఆర్థిక సంఘం సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో టీడీఎస్ ల కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో పంచాయతీలు ఆనందంగా సంవత్సరం రోజుల పాలన గడుస్తూ మరింత అభివృద్ధి అవ్వాలని అభివృద్ధి చేయాలని గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు పాలన కూటమి ప్రభుత్వంలో నెల రోజుల తో సమానం అని ఇప్పుడు గ్రామస్థాయిలో గోసాలలు, నీటి తొట్టెలు ,గ్రామ సచివాలయ, బిల్డింగులు రోడ్డులు బీటీ రోడ్లు అభివృద్ధి పథంలో జరుగుతున్నాయని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జెసి,ఆర్డిఓ, పిడి,జిల్లా అధికారులు కూటమి నాయకులు ముప్పిడి సురేష్, పిసిని జగన్నాథం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాల్గవ సెమిస్టర్ ఫలితాలు విడుదల



**శ్రీకాకుళం, మే 31, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మహిళా కళాశాల( స్వయం ప్రతిపత్తి) 2024-25 విద్యా సంవత్సరం యొక్క నాల్గవ సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే సూర్యచంద్రరావు మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీమతి టి .ఆదిలక్ష్మి విడుదల చేశారు ఫలితాల శాతం వరుసగా బీ.ఏ 84.69 %, బీకాం 89.81% ,బిఎస్సి 82.35%, ఫలితాలు వచ్చాయని అదేవిధంగా కాలేజీ మొత్తం 84.78% వచ్చిందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మంచి ఫలితాలను సాధించిన అధ్యాపకులను అభినందించారు. ఇంకా ఎక్కువ ఫలితాల శాతం సాధించే దిశగా కృషి చేయాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. శంకరనారాయణ , అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ .కృష్ణారావు, ఐ.క్యూ. ఏ.సీ. కోఆర్డినేటర్ ఎస్. పద్మావతి , డిప్యూటీ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పి.ఎస్ కనకదుర్గ, వై. ప్రశాంతి, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ సిహెచ్ .కాత్యాయని, కె.సంతోష్ మరియు కళాశాలలోని అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వృత్తి రీత్యా పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయం

### అదనపు ఎస్పీ కెవి రమణ



**శ్రీకాకుళం, మే 31, మేజర్‌న్యూస్:** సుదీర్ఘకాలంగా వృత్తి రీత్యా జిల్లా పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని, ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బంది యొక్క సేవలను అదనపు ఎస్పీ కెవి రమణ కొనియాడారు. జిల్లా పోలీసు శాఖలో పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న సబ్ ఇనస్పెక్టర్ కె.మన్మథ రావు (స్పెషల్ బ్రాంచ్),అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస్ రావు (ఆమదాలవలస పోలీసు స్టేషన్)అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వై.జగన్నాథ రావు,ఎ.శ్యామల రావు, కానిస్టేబుల్ వై .శ్రీనివాస్ రావు అను వారికి జిల్లా పోలీస్ కార్యాలయంలోని అదనపు ఎస్పీ రమణ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించి, పూలమాలలు, దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగంలో అహర్నిశలు ప్రజా రక్షణ,సేవలు కై ఎక్కువ సమయాని కటాయించడం జరుగుతుందని అటువంటి ఉద్యోగం నుంచి రిటైర్మెంట్ అనంతరం కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడిపి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరారు.జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం అంకితభావంతో సేవలు అందించారని, నిబద్ధతతో విధులు నిర్వర్తించి,విధి నిర్వహణలో ఎక్కడ రాజీ పడకుండా ఉద్యోగ బాధ్యతలు బాధ్యతగా నిర్వర్తించారుని, ఇకపై ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని అదనపు ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎల్.శేషాద్రి,ఆర్ఐ నర్సింగ రావు,ఆర్ఎస్సై హర నాథ్, ఎస్బి ఎస్సై రమణ, పోలీసు కార్యాలయం సూపరింటెండెంట్లు బాల రాజు,లిల్లీ బాయ్,పోలీసు అసోసియేషన్ అద్యక్షుడు ఆర్.కృష్ణ నాయడు,ట్రెజరర్ కె.భుజంగరావు,,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



## రహదారి సౌకర్యం లేని కొండల్లో వైద్యానికే...

**- కాలినడకన వైద్యులు సిబ్బంది**

**- చేతి కర్ర సాయంతో ఐదు కిలోమీటర్ల నడిచి వైద్య శిబిరాలు నిర్వహించిన డాక్టర్ సౌమ్య, సిబ్బంది**



**చింతపల్లి, మే 31, మేజర్‌న్యూస్:** రహదారికి దూరంగా, కనీస కాలినడక సౌకర్యం లేని అటవీ (కొండ) ప్రాంతాల్లో విసిరి పారేసి నట్టుగా ఉండే గిరి గ్రామాల్లోని ప్రజల ఆరోగ్య పరిస్థితులపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దృష్టి సారించారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని మారు మూల ప్రాంతాలలో ఉండే గిరి గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో ముందస్తు ప్రణాళికలు రూపొందించారు. ఈ నేపథ్యం లో వైద్య ఆరోగ్యశాఖ కు చెందిన వైద్యాధికారులు సిబ్బంది, కనీస రహదారి సౌకర్యం లేని మారుమూల గిరి గ్రామాలకు కాలినడకన వెళ్లి వైద్య శిబిరాలు నిర్వహించి, గిరి గ్రామాలలో నివసించే గిరిజనులకు వైద్య సేవలు అందించే కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశా ల మేరకు మన్య ప్రాంతంలోని అత్యంత మారుమూల కనీస మౌలిక సదుపాయాలు, రహదారి సౌకర్యం లేని గిరి గ్రామా లను గుర్తించడమే కాకుండా ప్రజల ఆరోగ్య పరిస్థితులపై వైద్య శిబిరా లు నిర్వహించి, ఆ నివేదికను ఉన్న తాధికారులకు సమర్పించాలని ఆదేశించడంతో పాటు ముందస్తు ప్రణాళికలు రూపొందించారు. దీంతో మన్య ప్రాంతంలోని ప్రాథమిక ఆరో గ్య కేంద్రాలకు చెందిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అడవి బాట పట్టారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా



ఉన్న మన్య ప్రాంతంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని మారుమూల ప్రాంతాల లో ఇప్పటికే కొన్ని గ్రామాలను సందర్శించడమే కాకుండా వైద్య శిబిరాలు కూడా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో చింతపల్లి ఏజెన్సీ లోని రాఘు వేంద్రనగర్ (ఆర్ వీ నగర్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో చాట్రాయి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, రోగులకు ఉచితం గా మందులు పంపిణీ చేశారు. ఈ చాట్రాయి గ్రామం నకు సరైన రహదారి సౌకర్యం లేదు. దీంతో ఆ గ్రామానికి చేరుకో వాలంటే అడవి మార్గం ద్వారా సుమారు ఐదు కిలోమీటర్ల కాలినడకన వెళ్లాల్సి ఉంది. ఈ మేరకు ఆర్ వీ నగర్. పి హెచ్ సి. వైద్యాధికారిణి డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య సిబ్బంది తో కలసి, ఆమె చేతి కర్ర సాయంతో రాళ్ల మధ్య నడుచుకుంటూ, కొండ ప్రాంతంలో ఉన్న ఆ గ్రామానికి అతి కష్టం మీద చేరుకున్నారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, అనా రోగ్యంతో బాధపడుతున్న సుమారు 28 మంది రోగులను పరీక్షించి, వైద్య సేవలు అందించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడం వలన కాచివడ పోసిన నీటినే త్రాగా లని, వ్యక్తిగత పరిశు భ్రత తో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే, ఇంటి పరిసరాలలో ఎక్కడ నీరు నిల్వ లేకుండా చూసు కోవాలని గ్రామస్తుల కు సూచించారు. ఎవరికైనా అనా రోగ్య పరిస్థితులు, తలెత్తితే వెంటనే ఆశా కార్యకర్తల దృష్టికి తీసుకు వచ్చి సమీపంలోని ఆరోగ్య కేంద్రాల కు చేరుకొని మెరుగైన వైద్య సేవలు పొందాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు తొలగింపు

**తహసీల్దార్ రామకృష్ణ**



**చింతపల్లి, మే 31, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ స్థలాలలో నిర్మించిన అక్రమ నిర్మాణాల ను, ప్రభుత్వ నిబంధనల మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు తొలగింపు చర్యలు చేపట్టారు. రహదారు లు, భవనములు శాఖకు చెందిన ప్రధాన రహదారికి (మెయిన్ రోడ్డు) ఇరువైపులా అక్రమంగా నిర్మించిన నిర్మాణా లను తొలగించేందుకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక రెవి న్యూ అధికారు లు శనివారం తొలగింపు చర్యలు చేపట్టా రు. ఈ స్థలాలలో అనధికార నిర్మాణాలను గుర్తించి, వాటిని తొలగించేం దుకు అవసరమైన మార్కింగ్ పనులను అధికారు లు ఇప్పటికే (శుక్ర వారం) పూర్తి చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి, స్థానిక రెవిన్యూ అధికారులు రహదారులు, భవ నములు శాఖ స్థలాల్లో నిర్మా ణాలను పరిశీలించి అక్రమం గా నిర్మించిన నిర్మాణాలను గుర్తించారు. ఈ ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వాటిని తొలగించేం దుకు మార్కింగ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారి ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ శాఖ అధికారులు శనివారం అక్రమ నిర్మాణాలను జెసిబి సహాయంతో తొలగింపు చర్యలు చేపట్టారు.. రెండు నెలల్లో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు తొలగింపు నకు చర్యలు. చింతపల్లి ప్రధాన రహదారికి ఇరువైపుల రహదారులు భవనముల శాఖకు చెందిన ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక తహసీల్దార్ రామకృష్ణ తెలిపా రు. శనివారం మండల కేంద్ర మైన చింతపల్లి లో (హను మాన్ జంక్షన్ లో ) అక్రమ నిర్మాణాలను తొలగింపు కార్యక్రమంను స్థానిక రెవెన్యూ శాఖ అధికారులు ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక తహ సీల్దార్ (ఎం ఆర్ ఓ)రామకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రహదా రులు భవనముల శాఖకు చెందిన ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా నిర్మించిన నిర్మాణా లను తొలగించ నున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే అక్రమ నిర్మాణాల విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలు చేపట్టిన సంబం ధిత గృహ యజమాను లకు నోటీసుల ద్వారా తెలియ జేయడం జరిగిందని, అదే విధంగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా కూడా సమా చారం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం నిబంధనలు ప్రకారం అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగింద న్నారు. అయితే అక్రమ నిర్మాణాలు స్వచ్ఛందంగా తొలగించాలని తెలియజే సినప్పటికీ సంబంధిత గృహ యజమానులు తొలగించక పోవడం తో శనివారం జెసిబి సహాయంతో ఈ అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇలా ఉండగా రహదారులు భవనములు శాఖ చెందిన ప్రభుత్వ స్థలాల లో నిర్మాణాలు చేపట్టిన అన్నింటిని తొలగింపు కార్య క్రమం రెండు నెలల్లో (8 వారా లు) పూర్తిచేయాలని నిర్ణయిం చినట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక హనుమాన్ జంక్షన్ నుండి డిగ్రీ కాలేజీ వరకు మెయిన్ రోడ్డు (ఆర్ అండ్ బీ స్థలం) కు ఆనుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టిన అన్నిం టిని తొలగించడం జరుగు తుందని ఆయన అన్నారు. ఇప్పటికే అక్రమ నిర్మాణాలు చేపట్టిన గృహ యజమాను లకు స్వచ్ఛందంగా నిర్మాణా లను తొలగించాలని నోటీసు లు ఇవ్వడం జరిగిందని, ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణాలు తొలగించకపోతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం తొలగించ నున్నట్లు ఆయన తెలిపారు. అక్రమ నిర్మాణాలు తొలగింపు చర్యల ప్రక్రియ పారదర్శకం గా, నిష్పక్ష పాతంగా నిర్వహి స్తున్నామని తెలిపారు. ఈ విషయంలో ఎవరైనా అభ్యంత రాలు ఉంటే సంప్రదించ వచ్చు ని ఆయన అన్నారు..పటిష్ట బందోబస్తు: చింతపల్లి మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు తొలగింపు కార్యక్రమంను రెవెన్యూ శాఖ అధికారులు చేపట్టడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకుగాను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశారు. అల్లూరి జిల్లా ఎస్ పి, స్థానిక ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు సూచ నలతో ఎస్ ఐ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక రెవె న్యూ అధికారులు,సిబ్బంది గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలి

**- న్యాయస్థానాలు, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలాలను స్వచ్ఛందంగా ఖాళీ చేయండి**

**- సర్పంచ్ పుష్పలత జడ్పిటిసి బాలయ్య వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి బేతాళుడు**



**చింతపల్లి, మే 31, మేజర్‌న్యూస్:** న్యాయస్థానాల ఉత్తర్వులు మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చింతపల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ స్థలాలలోని అక్రమ దుకాణ సముదాయా లను స్వచ్ఛందంగా తొలగించు కోవాలని సర్పంచ్ దురియా పుష్పలత, జెడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు జల్లి సుధాకర్, వర్తక సంఘం నాయకులు బేతాళుడు, నాగేశ్వర రావు లు అన్నారు. గ్రామ పెద్దలు శనివారం పట్టణ మంతా కలియతిరిగి ప్రభుత్వ స్థలాలలో ఉన్న అక్రమ దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా తొలగింపునకు సంబంధిత యజమానులు సహకరించాలని కోరారు. పాడేరు శాసన సభ్యులు వారి అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ వారు స్థానిక అధికారులకు దుకాణ సముదాయాలు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తొల గించుకునేందుకు రెండు మూడు రోజులు అవకాశం ఇవ్వాలని సూచించారు. ఈ సదవకాశాన్ని మండల కేంద్రం లో ప్రతి ఒక్క వ్యాపా రస్తులు, గృహస్తులు సద్విని యోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## అక్రమ కట్టడాల తొలగింపులో సమన్యాయం పాటించండి

**పీసా కమిటీ మండల అధ్యక్షుడు రామకృష్ణ**



**చింతపల్లి, మే 31, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ స్థలాలలో ఉన్న అక్రమ కట్టడాల తొలగింపులో అందరికీ సమన్యాయం చేయాలని పీసా కమిటీ మండల అధ్యక్షుడు దూరి రామకృష్ణ అన్నారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో మండల స్థాయి పీసా కమిటీ సమావేశం శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రంలో రహదారు లు భవనముల శాఖ తో పాటు, ఇతర ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాల ను సక్రమముగా తొలగించాల ని, అదే క్రమంలో ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయాలని తీర్మానం చేయడం జరిగింద న్నారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన డం జరిగిందన్నారు. ఈ మేరకు 17 పంచాయతీ లలో కార్య దర్శులు గ్రామసభలలో విధిగా పీసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు ఉండేలా చూడాలని మండల అధికారు లకు వివరించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో కొర్ర పేతురు, గబులంగి నాగేశ్వర రావు, ఎస్ రామారావు, మొట్టడం వెంకటరమణ, మామిడి రామారావు, పిసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్య దర్శులు పాల్గొన్నారు..

## గ్రామాల్లో పోగాకు వినియోగాన్ని పారద్రోలాలి

**డిఎంహెచ్ఓ డాక్టర్ కె. అనిత**



**శ్రీకాకుళం, మే 31, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో పొగాకు వినియోగాన్ని పారద్రోలాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత తెలిపారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో పొగాకు వినియోగంకు వ్యతిరేకంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుండి ఏడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ఏడు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ, నినాదాలు చేశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత మాట్లాడుతూ పొగాకు, నికోటిన్ ఉత్పత్తుల పరిశ్రమ యొక్క మాయ మంత్రాలను బయటపెట్టడం ఈ రోజు నుండి 15 రోజులపాటు పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా వ్యూహాత్మక కార్యచరణను ప్రకటించారు. ఇందులో భాగంగా ప్రతి విద్యా సంస్థను పొగాకు రహిత విద్యాసంస్థలగా ప్రకటించడం, గ్రామాలలో పొగాకు వినియోగాన్ని రూపుమాపే దిశగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, సిగరెట్, పొగాకు ఉత్పత్తుల చట్టం-2003ను కఠినంగా అమలు పరచడం కోసం తీసుకోవాల్సిన చర్యలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీకాంత్, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని డాక్టర్ మేరీ కాథరిన్, డాక్టర్ ఇప్పిలి వెంకటరావు,డాక్టర్ రాందాసు,డాక్టర్ రవీంద్ర, కార్యాలయ సిబ్బంది, ఆశా వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం - విలువ కట్టలేనిది



**శ్రీకాకుళం, మే 31, మేజర్‌న్యూస్:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జునైద్ అహ్మద్ మౌలానా, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వారి సూచనల మేరకు ఎం శ్రీధర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, FAC కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు స్థానిక న్యాయ సేవా సదన్ నందు మోటారు యాక్ట్, ట్రాఫిక్ నియమ నిబంధనలు గురించి స్థానిక పారా లీగల్ వాలంటీర్స్ కు వివరించారు. ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు శిరస్త్రాణం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. వాహనం నడిపేటప్పుడు ఎటువంటి మద్యం కూడా సేవించరాదని అలాగే వాహనంతాలుగా పూర్తిగా పేపర్లన్నీ ఉండాలని తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచనలు ఇచ్చారు. కూడలి నందు వాహనం యొక్క వేగాన్ని తగ్గించి నెమ్మదిగా వెళ్లాలని ట్రాఫిక్ కూడలి నందు ఏర్పాటు చేసిన సిగ్నల్ లను విధిగా ఆచరించాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు వాహనాలు నడిపితే తల్లిదండ్రులే బాధ్యత వహిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి నాగరాజు, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగుకు విత్తన ఎంపిక కీలకం



**ఆమదాలవలస రూరల్, మే 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం మండలం తండెంవలస గ్రామంలో ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన పథకాలను, ఖరీఫ్ పంటకాలానికి అనువైన వరి రకాలు యాజమాన్య పద్ధతుల గురించి, మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్షలు, వ్యవసాయంలో డ్రోన్ ప్రాముఖ్యత గురించి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ వివరించారు. మండల వ్యవసాయ అధికారి ఉషాకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను, సేంద్రీయ వ్యవసాయాన్ని ఆచరించాలని రైతులకు తెలిపారు. వ్యవసాయంలో యాంత్రికరణ, పంట నమోదు ప్రక్రియ, నేల సంరక్షణ చర్యలు గురించి వ్యవసాయ అధికారి సురేష్ వివరించారు . ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త అనందితా పాల్ , ఎంపీటీసీ వైకుంఠరావు గ్రామ సర్పంచ్ కూర్మారావు, వ్యవసాయ, అనుబంధ రంగాల క్షేత్రస్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాని కళ్ళల్లో ఆనందం చూడాలి

**శాసనసభ్యులు గొండు శంకర్**



**శ్రీకాకుళం, మే 31, మేజర్‌న్యూస్:** ప్రతి పేదవాని కళ్ళల్లో ఆనందం చూడాలనేదే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతీ పేదవానికి పింఛను సకాలంలో అందిస్తున్నామని శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. ఈనెల ఒకరోజు ముందుగానే అందించటం ఆనందంగా ఉందని, పింఛను అందుకునే టప్పుడు ఆ పేదవాడు ఆనందానికి హద్దులు లేవన్నారు. రూరల్ మండలం పోన్నాం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ కూటమి ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు అన్ని వర్గాల వారికి ఆసరాగా పింఛన్ల పంపిణీ ఓ జాతర్ లా సాగుతుందని, ప్రజా సంక్షేమమే మాకు ముఖ్యమని తెలిపారు. ఆర్థిక స్వావలంబన అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ పింఛన్ల పథకం అందరికీ సంతోషం కలిగిస్తుందని, వారి జీవనానికి ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను గుర్తించి, ఎవరికి అన్యాయం జరగకుండా అన్ని చర్యలు తీసుకొని సకాలంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు, అనంతరం పంచాయతీలో నవనంబాడు, గొల్లపేట గ్రామాలలో సిసి రోడ్లు, కాలువాల పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పిడుగు పాటు కు మేకల కాపరి మృతి

**కొత్తూరు, మే 31, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం ఆకులతంపర



కాలనీ కి చెందిన పెయ్యిల సింహాచలం (79)పిడుగు పడి మృతి చెందాడు. శనివారం సాయంత్రం మేకలు కాస్తుండగా ఈ సంఘటన చోటు చేసు కొంది. మృతునకు భార్య పెయ్యిల పున్నమ్మ, వివాహితులైన ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ సంఘటన తో కాలనీ లో తీవ్ర విషాదం నెలకొంది.

## ఆటోలకు క్యూఆర్ కోడ్ తప్పనిసరి



**ఆమదాలవలస, మే 31, మేజర్‌న్యూస్:** ఆటోలకు క్యూఆర్ కోడ్, నెంబర్ స్టిక్కర్స్ తప్పనిసరిగా ఉండాలని ఎస్సై బాలరాజు తెలిపారు. ఆమదాలవలస పట్టణంలో గల శ్రీపాలపోలమ్మ తల్లి ఆటో యూనియన్ వద్ద ఆటో డ్రైవర్లకు శనివారం అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను అతికించినట్లు తెలిపారు. ఆటోలో ప్రయాణం చేసే ప్రయాణికులు ఈ యొక్క పాసింజర్ వైపు అంటించబడిన క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే లేదా అనుమానం కలిగిన వెంటనే స్కాన్ చేసిన ఎడల ఆటోకి సంబంధించిన పూర్తి వివరాలు దాంట్లో డిస్లే అవుతాయని చెప్పారు. దీనివలన నేరాలని అదుపులో ఉంచడానికి శ్రీకాకుళం జిల్లా పోలీస్ శాఖలో ఈ సిస్టంలో ప్రారంభించడం జరిగిందని చెప్పారు. మండల పరిధిలో గల అన్ని ఆటోలకు ఇదేవిధంగా క్యూఆర్ కోడ్, నెంబర్ సిస్టమ్స్ అతికించవలసి ఉంటుందన్నారు.

## పింఛన్ల పంపిణీలో చరిత్ర సృష్టిస్తున్న కూటమి ప్రభుత్వం

**- సారోకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ**



**సారవకోట, మే 31, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం గుమ్మపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సారవకోట మండల టిడిపి అధ్యక్షుడు కత్తి'రి వెంకటరమణ ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ఇన్ని పెన్షన్స్, అత్యధిక నగదు మరియు నెలకు రూ.3,000 కోట్లు నిధులు క్రమం తప్పకుండా అందిస్తూ పింఛన్ల పంపిణీలో సరికొత్త చరిత్ర సృష్టించిన కూటమి ప్రభుత్వం అని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలకు మరియు పరిశ్రమలు స్థాపన కి సమ ప్రాధాన్యతనిస్తూ స్వర్ణాంధ్ర సాధించే దిశలో అడుగులు వేస్తుందని తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 12న రాష్ట్ర వ్యాప్తంగా వితంతు పెన్షన్లు, ఇప్పటికే మత్స్యకారులకు భరోసా కింద ప్రతి కుటుంబానికి రూ. 20,000 నగదు జమ చేయడం జరిగిందని,వచ్చేనెల తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,ఆగస్టు 15న మహిళకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించనున్నట్లు తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమన్వయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలియజేసాను. ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల వస్తున్న ఆదరణను తట్టుకోలేక వైసీపీ నాయకులు కల్లబొల్లి మాటలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు అయితే సూపర్ సిక్స్ పథకాల అమలు ఒక్కొక్కటి జరగనుండటంతో వారి మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని తెలియజేశారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ఎత్తివేయగా మరెన్నో పథకాలకు బకాయిలు చేసినప్పటికీ కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఆగిపోయిన పథకాలను పునరుద్ధరిస్తూ గత ప్రభుత్వం చేసిన శాఖాపరమైన బకాయిలను చెల్లిస్తూ, నీటిపారుదల, వ్యవసాయం, తాగునీరు గ్రామీణ అభివృద్ధి, విద్యా వైద్యం, తదితర ప్రాధాన్య రంగాలకు నిధులు కేటాయిస్తూ అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని తెలియజేశారు.సచివాలయం సిబ్బంది, రావాడ వేణుగోపాల్, మంతిని ఏకాసి, కోర్ను. అప్పన్న, సతీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్స్ పంపిణీ



**అచ్చుతాపురం, మే 31, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలంలో ఎస్సీ జడ్ లో దెబ్బపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ఫించన్ లు పంపిణీ చేసిన ఎలమంచిలి నియోజకవర్గ సుందరపు విజయకుమార్ గ్రామస్తుల యోగక్షేమాలు అడిగితెలుసుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఈ నెలలో పెన్షన్ల కొరకు అప్లికేషన్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వెయ్యి రూపాయలను ఒకేసారి పెంచి నాలుగు వేల రూపాయలను పంపిణీ చేయడంతో కూటం ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని. అలాగే ఈ నెలలోనే తల్లికి వందనం 15 వేల రూపాయలు ,అన్నదాత సుఖీభవకు 20వేల రూపాయలను, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూటమి ప్రభుత్వం త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు...

## శ్రీశ్రీశ్రీ శక్తి వెల్ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



**అచ్చుతాపురం, మే 31, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలో ఎస్ ఈ జెడ్ ది దావూద్ దిబ్బపాలెం గ్రామంలో.. శ్రీశ్రీశ్రీమీడియా మిత్రులు అందరికీ నమస్కారం ఈ రోజు.. అనకావల్లి లో అచ్చుతాపురం మండలంలో ఎస్సీ జెడ్ దెబ్బపాలెం గ్రామంలో.. శ్రీశ్రీశ్రీ శక్తివేల్ సుబ్రహ్మణ్యేశ్వర సహిత కాలభైరవ స్వామి వారి ఆలయం విగ్రహం ప్రతిష్ట లో పాల్గొన్న. కుటుంబ సభ్యులు సమేతంగా.దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఎలమంచిలి నియోజకవర్గం..ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ . దంపతులు.ఆలయ కమిటీ వారు ఆహ్వానించి..దర్శించుకుని వేద పండితులతో ఆశీర్వాదం స్వీకరించిన అర్చకులుచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు యువకులు ఆలయ కమిటీ తదిరులు పాల్గొన్నారు... శక్తివేల్ సుబ్రహ్మణ్యేశ్వర సహిత కాలభైరవ స్వామి వారి ఆలయం విగ్రహం ప్రతిష్ట లో పాల్గొన్న. కుటుంబ సభ్యులు సమేతంగా.దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఎలమంచిలి నియోజకవర్గం..ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ . దంపతులు.ఆలయ కమిటీ వారు ఆహ్వానించి..దర్శించుకుని వేద పండితులతో ఆశీర్వాదం స్వీకరించిన అర్చకులుచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు యువకులు ఆలయ కమిటీ తదిరులు పాల్గొన్నారు...

## శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట చేసిన ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, మే 31, మేజర్‌న్యూస్:** ంఅచ్చుతాపురం గ్రామం ఇందిరమ్మ కాలనీలో శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనిశెట్టి రమణ, సర్పంచ్ విమలా నాయుడు, పంచదార్ల పైడిరాజు, గుర్రం గోవింద, ఆలయ కమిటీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, మే 31, మేజర్‌న్యూస్:** 1వ తేది ఆదివారం కావడంతో వృద్ధులు, వికలాంగులకు ఇబ్బంది కలగకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణి చేయడం జరిగింది. యలమంచిలి నియోజక వర్గంలో అచ్యుతాపురం మండలం మార్టూరు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి స్వయంగా లబ్దిదారులకు పెన్షన్లు పంపిణి చేసి ఆయా కుటుంబాల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజక తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అండదండగా ఉంటుందని, ప్రభుత్వ పథకాలను సకాలంలోనే లబ్ధిదారులకు చేరే విధంగా పారదర్శకంగా వ్యవహరిస్తుందని, వచ్చేనెల 12వ తేదీన వితంతువులకు స్పాజ్ పెన్షన్లు ఇస్తారని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , రాష్ట్ర యువనాయకులు నారా లోకేష్ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న గొప్ప కానుకని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను త్వరలోనే అందిస్తామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం గోవింద, కలాం పోతు రాజు, బది నర్సింగరావు, గున్నాల లచ్చిబాబు, గుర్రం రమణ, గుర్రం రాజు, గున్న పిల్లి బాబు, కొమ్మోజు సూర్యనారాయణ, గున్న చిరంజీవి, ప్రభుత్వాధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలి



**అచ్చుతాపురం, మే 31, మేజర్‌న్యూస్:** గ్రామంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గ్రామంలో ఉన్న వాళ్ళందరూ ప్రతి ఇంటి నుండి పాల్గొనేలా చేయాలని సమరసతా సేవా ఫౌండేషన్ ఎలమంచిలి సబ్ డివిజన్ కార్యదర్శి కొల్లి అప్పారావు అన్నారు. ఎలమంచిలి మండలంలోని పెనుగొల్లు ధర్మవరంలో శ్రీ దుర్గా దేవి ఆలయం వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 27వ తేదీ నుండి జూన్ మూడవ తేదీ వరకు 16వ సప్తాహం లో శనివారం కార్యదర్శి కొల్లి అప్పారావు మరియు కన్వీనర్ రాజాన సత్యనారాయణ పాల్గొన్నారు. అందరినీ గుడికి తప్పించే ప్రయత్నం జరుగుతూ ఉండాలని,దైవభక్తి ఉన్నప్పుడే చెడు వ్యసనాలకి బాగుండదని, ముఖ్యంగా పిల్లలను దైవ భక్తుల పాల్గొనేలా చూసుకోవాలన్నారు. మూడవ తేదీన అమ్మవారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఆరోజు భారీ అన్న సమారాధన ఉంటుందని ఆలయ కమిటీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఖైనీ, గుట్కాలు అమ్మకాలపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**నర్సీపట్నం, మే 31, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం రూరల్ సీఐ, నర్సీపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజారావు మరియు సిబ్బంది కలిసి వేమలపూడి గ్రామంలో ఖైనీ, గుట్కా వంటి తినుబండారాల విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. చట్ట ప్రకారం విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో కైనీ గుట్కా మత్తు పదార్థాలు నిషేధిత పదార్థాల అమ్మకం నేరంగా పరిగణించబడుతుంది అని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు.. వేములపూడి గ్రామంలోని పాఠశాలలు, కాలేజీలకు సమీపంగా ఉన్న అన్ని షాపులను పోలీసులు పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న దుకాణదారులపై చర్యలు తీసుకున్నారు. ప్రజల ఆరోగ్యం మరియు యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. విద్యాసంస్థలకు 100 మీటర్లు పరిధిలో ఎవరైనా ఖైనీ, గుట్కాలు రకమైన ఉత్పత్తులు అమ్మిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

## వేసవి శిక్షణ శబరిమలో భాగంగా యోగా క్లాసుల శిక్షణ



**అచ్చుతాపురం, మే 31, మేజర్‌న్యూస్:** శనివారం అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం లో భాగంగా హాజరైన విద్యార్థులకు యోగ క్లాసులు చెబుతున్న అచ్యుతా స్కూల్ ఆర్ సత్యనారాయణ మాస్టర్ రిసోర్స్ పర్సన్ గావిచ్చేశారు ఆయనమాట్లాడుతూ ఇటువంటి యోగశిక్షణ అనేది మన శరీరంలో ఉన్న అవయవాలు అన్నిటికీ కూడా ఉపయోగపడే రీతిలో యోగా శిక్షణలు చేయాలి అప్పుడు మన కు ఎటువంటి ఇబ్బందులు లేకుండాఅంటే మోకాల నొప్పులైన బాడీలో పెయిన్ సున్నా వెన్నుముక పెయిన్ సున్నా ఎలా ఎన్నో రకాలుగా ఉపయోగ పడినప్పుడు మన ఎటువంటి వ్యాధులు రాకుండాఉపయోగపడుతుంది ఆయన అన్నారు కావున ప్రతి ఒక్కరూ కూడా ప్రతిరోజు ఈ యోగశిక్షణ తప్పకుండా చేయాలనిఆయన వివరించరు ఈవిజ్ఞాన వేసవి శిబిరాల్లోస్థానిక లైబ్రేరియన్ కూడా పాల్గొన్నారు.

## అరబుపాలెంలో పౌర హక్కుల దినోత్సవం



**మునగపాక, మే 31, మేజర్‌న్యూస్:** మండలంలో అరబు పాలెం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు, ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోనకు నివాళులర్పించారు, సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు సమస్యలను సమావేశంలో చర్చించారు, ఎస్సీ కాలనీకి అనుకొని ఉన్న స్మశాని వాటిక ప్రహరీ గోడ హుదూద్ తుఫాన్ లో పడిపోవడంతో, సవాలను దహనం చేసేటప్పుడు ఎస్సీ కాలనీ ప్రజలు భయం బ్రాంతులు గురవుతున్నారని, వెంటనే ప్రహరీ గోడ సుమారు పది అడుగులు ఎత్తు నిర్మించాలని, అలాగే డంపింగ్ యార్డ్ కాలనీ పక్కనే వెయిట్ వలన అనేకమంది రోగాలు పడ్డారని, వెంటనే స్థల సేకరణ చేసి డంపింగ్ యార్డ్ ను మార్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వి శేషుబాబు, ఏఎస్ఐ,త్రినాధ,ఏవో ప్రసాద్, ఉప సర్పంచ్ దొడ్డి కృష్ణ, వీఆర్ఏ ఎల్ శాంతి, మాజీ సర్పంచ్ లంబా అప్పారావు, కూటమి నాయకులు కోయిలడగంగాధర్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలన స్వర్ణ యుగం

## : టిడిపి అధికార ప్రతినిధి చిట్టిబాబు.



**నరసన్నపేట, మే 31, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీం ద్వారా శనివారం స్థానిక నేతాజీవీదిలో వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు పాల్గొని, లబ్ధిదారులకు పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలన స్వర్ణయగమని అన్నారు. జూన్ 12వ తేదీకి తెలుగుదేశం ప్రభుత్వం, ఎన్డీఏ ప్రభుత్వం కలిపి సంవత్సరం పాలన పూర్తయిన సందర్భంగా 71 వేల 380 విడో పెన్షన్ మనిషికి 4,000 ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 12న వారికి ఇవ్వడం జరుగుతుందని చిట్టి బాబు అన్నారు శ్రీకాకుళం జిల్లాకి 3823 పెన్షన్స్ లు నూతనంగా మంజూరయ్యాయని, నరసన్నపేట కు 101 పెన్షన్లు నరసన్నపేట పట్టణానికి 27 పెన్షన్లు మంజూరయ్యాయని అన్నారు. గతంలో వైఎస్ఆర్సిపి 3000 పింఛన్ ఇవ్వగా కూటమి ప్రభుత్వం దాన్ని 4000 పెంచి వికలాంగులకు 6000 కిడ్నీ బాధితులకు సూపర్ సిక్స్ భాగంగా ఇవ్వడం జరిగిందని ఒకటో తారీకు సెలవు కావడంతో పింఛన్ ను 31 నే అందించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు రాబోయే రోజుల్లో జూన్ 12న రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ కనెక్షన్స్ ఇస్తుంది తల్లికి వందనం ప్రోగ్రామ్ కూడా ఆ రోజే ప్రారంభించడం జరుగుతుందని రైతు భరోసా మూడు విడతల గా ఇస్తామని హామీ ఇచ్చారు. ఏదైతే క్యాలెండర్ స్కీం ప్రకటించారో దానిని అమలు చేయడానికి, ఎంత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకి వస్తుంది ఈ భరోసా స్కీం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారమైన ఇవ్వడం జరుగుతుందని చిట్టి బాబు అన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన భరోసా పెన్షన్ విడతల వారీగా చంద్రబాబునాయుడు పెంచుకుంటూ వచ్చారన్నారు. రేషన్ డిపోల ద్వారా ఒకటో తారీకు నుంచి 15వ తారీకు వరకు సరుకులు డిపో దగ్గర ఇవ్వడం జరుగుతుంది మరియు రాష్ట్రంలో ఏ డిపో దగ్గరికి అయినా వెళ్లి రేషన్ తీసుకోవచ్చు అలాగే 8 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు డిపోలు అందుబాటులో ఉంటాయని,15 రోజులు పాటు రేష్ ను అందుబాటులో ఉంచడం ఆనందదాయకంగా ఉందని చిట్టిబాబు అన్నారు.లబ్ధిదారులు బియ్యం వద్దనుకున్నవారికి నారా చంద్రబాబు నాయుడు మరో గొప్ప అవకాశాన్ని కూడా కల్పించారని, యాప్‌లో అప్లోడ్ చేస్తే వాళ్ళ అకౌంట్లో డబ్బులు వేసి వెసులుబాటు కూడా కల్పించడం చాలా ఆనందంగా ఉంది రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చింది ఇచ్చిన మాట కట్టుబడి ప్రభుత్వం ముందుకు వెళ్లడం ఆనందంగా ఉందని అన్నారు.

# సెల్ ఫోన్ల దొంగతనం కేసులో నిందితుడు అరెస్ట్

**– రెండు బాయ్స్ హాస్టల్ లో చోరీకి పాల్పడ్డ నిందితుడు**

**– ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు**

**– పోలీసుల అదుపులో నిందితుడు**

**– చోరీ సొత్తు స్వాధీనం**

**విశాఖ క్రైం, మే 31, మేజర్‌న్యూస్:** ఏకకాలంలో రెండు బాయ్స్ హాస్టల్లో ప్రవేశించి అక్కడ కొన్ని సెల్ఫోన్లను మాయం చేసిన వ్యక్తిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అతడి నుంచి పలు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ద్వారకా నగర్ లో రెండు బాయ్స్ హాస్టల్స్లో ఒకేసారి సెల్ ఫోన్లు చోరీకి గురికావడం అక్కడ వారిని కలవరపాటుకు గురి చేసింది. అసలు ఏం జరిగింది అని తెలుసుకునే లోపు జరగాల్సిందంతా జరిగిపోయింది.నిందితుడు రెండో కంటికి తెలియకుండా అతి చాకచక్యంతో రెండు హాస్టల్స్ లో ప్రవేశించి మొత్తం సెల్ఫోన్లను ఒక ట్యాబ్ ను తస్కరించాడు.బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ద్వారక నగర్ క్రైమ్ పోలీసులు వేగవంతంగా విచారణ చేపట్టారు.విజయనగరం జిల్లా, గుర్ల మండలం, గూడెం గ్రామం, దిగువ వీధి ప్రాంతానికి చెందిన నిందితుడు కనకం దామోదరరావు అలియాస్ కార్తీక్ (26) , రెండు హాస్టల్స్లో మొబైల్ ఫోన్లను చోరీ చేసినట్లు పోలీసు విచారణలో తేలింది.ఇప్పటికే ఇతను బాయ్ వివిధ పోలీస్ స్టేషన్లో సుమారు 20 వరకు సెల్ ఫోన్ కేసులు ఉన్నాయి.ప్రస్తుతం రెండు హాస్టల్స్ లో తస్కరించిన 12 సెల్ ఫోన్లు అలాగే ఒక శాంసంగ్ ట్యాబ్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చేదించి నిందితుడిని పట్టుకున్న పలువురు పోలీసు అధికారులను సిపి డాక్టర్ శంఖ బ్రత బాగ్చీ అభినందించారు.

# పశుగ్రాసాల సాగుకు ధరఖాస్తులు ఆహ్వానం

## పశువైద్యాధికారి కిరణ్‌కుమార్



**కోటబొమ్మాళి, మే 31, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వము, పశుసంవర్ధక శాఖ వారు బహు వార్షిక పశుగ్రసాల సాగును ప్రోత్సహించేందుకు సాగు ఖర్చులను ఇవ్వనుంది. అందుకోసం రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 2025-26 సంవత్సరమునకు పాడి రైతులకు పశుగ్రాసాల సాగుకు సాగు ఖర్చులకు ఆసరా కల్పిస్తుంది. రెండు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు సాగు చేయబడే పశుగ్రాసాన్ని బహు వార్షిక పశుగ్రాసం అంటారు. దీని పెంపకమునకు సంవత్సరం పొడుగునా నీటి సదుపాయం కావలెను. ఒక పాడిరైతు వ్యక్తిగతంగా 10 సెంట్లు నుండి 50 సెంట్లు వరకు సాగు చేసుకోవచ్చును. ఉపాధి హామీ నిధులు ఒక సంవత్సరం వరకు మాత్రమే ఇవ్వబడతాయి. 10 సెంట్లు విస్తీర్ణములో సాగు చేసే పాడి రైతుకు కూలీ వేతన ఖర్చు రూ. 3వేలు, మెటీరియల్ ఖర్చు రూ. 3,599, మొత్తం ఖర్చు 6,599 అందిస్తుంది. 50 సెంట్లు సాగు చేసే ఒక పాడి రైతుకు సాగు ఖర్చు కింద కూలీ వేతన ఖర్చు రూ. 15వేలు, మెటీరియల్ ఖర్చు రూ.17992 మొత్తం ఖర్చు రూ. 32,992 లు ఇవ్వనుందన్నారు. మీ యొక్క గ్రామ రైతు సేవా కేంద్రంలో పశు సంవర్ధక సహాయకునికి అప్లికేషన్ ఫారంతో పాటు గ్రామ సభ తీర్మానం, జాబ్ కార్డు జిరాక్స్ , పొలం యొక్క 1బి జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ జత చేయవలెను. మరిన్ని వివరాలకు మీకు దగ్గరలోనే రైతు సేవా కేంద్రంలో గాని లేదా మీ పశువైద్య అధికారిని గాని లేదా ఉపాధి హామీ పథక సిబ్బందిని గాని సంప్రదించాలన్నారు.

# జూన్ 1వ తేదీ నుండి చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ



**అనకాపల్లి ప్రతినిధి, మే 31, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ 1వ తేదీ నుండి నిత్యావసర సరుకులు చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ప్రారంభం కావాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో అదికారులతో సమావేశం ఏర్పాటుచేసి పంపిణీ ఏర్పాట్లను సమీక్షించారు. జిల్లాలో గల 1069 చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అన్ని దుకాణాల ద్వారా సరుకులు సక్రమంగా పంపిణీ జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. జూన్ 1 వ తేదీ నుండి 15వ తేదీన లోపల కుటుంబంలోని ఎవరైనా వెళ్లి సరుకులు పొందవచ్చునని తెలియజేశారు. చౌక ధరల దుకాణాలు ఉదయం 8 నుండి 12 గంటలు వరకు మరియు మధ్యాహ్నం 4 నుండి 8 గంటల వరకు పనిచేస్తాయని, ఆ సమయంలో లబ్ధిదారులు సరుకులు తీసుకోవాలని తెలిపారు. 65 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు మరియు విభిన్న ప్రతిభావంతులకు 5వ తేదీ వరకు మధ్యాహ్నం 12 నుండి 4 గంటల సమయంలో వారి ఇంటి వద్దకే సరుకులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, జిల్లా సప్లయి అధికారి కె.ఎల్.ఎన్. మూర్తి, ఇతర అదికారులు పాల్గొన్నారు.

# కామేశ్వరరావుకు మాతృవియోగం



**కోటబొమ్మాళి, మే 31, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావుకు మాతృవియోగం జరిగింది. మండలం సరియాపల్లి గ్రామానికి చెందిన వెలమల అన్నపూర్ణమ్మ (95) శుక్రవారం రాత్రి మృతి చెందింది. అమె గత రెండు రోజులుగా అస్వస్తతకు గురై స్వగ్రామంలోనే తుదిశ్వాస విడిచారు. ఈమె గ్రామ సర్పంచ్‌గా ఐదేళ్ళపాటు తన గ్రామానికి సేవలు అందించారు. కుమారుడు కామేశ్వరరావు మూడు పర్యాయాలు ఎంపీపీ ప్రతినిధిగా, ఒక పర్యాయం వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రతినిధిగా తన సేవలు అందించారు. పెద్ద కుమారుడు మాధవరావు వీర్వోగా పనిచేసి పదవి విరమణ పొందారు. చిన్నకుమారుడు అప్పలనాయుడు న్యాయవాధిగా పనిచేస్తున్నారు. వివాహితుల్కైన ఇరువురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న మండాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై అమె పార్ధవదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్‌అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, మాజీ ఎంపీటీసీ పట్ట సింహాచలం, మాజీ సర్పంచ్ శిమ్మ నారాయణరావు, కింజరాపు విశ్వనాధం, నాళ్ళ చిన్ని లతో పాటు పరిసర గ్రామాల్కైన కొత్తపల్లి, కురుడు, దంత, యరకయ్యపేట, తాటిపర్తి, పాకివలస తదితర గ్రామాలకు చెందిన వందలాదిమంది అమె అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# రాయ్ పాడులో వైద్య శిబిరం

**– దోనెలో ప్రయాణించి వైద్య సేవలు అందించిన వైద్య అధికారి డాక్టర్ రాంబాబు, వైద్య సిబ్బంది**



**డుంబ్రిగుడ, మే 31, మేజర్‌న్యూస్:** మండలంలోని డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి కండ్రుమ్ సబ్ సెంటర్ పరిధి మారుమూల ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు రాయిపాడు గ్రామంలో శనివారం స్థానిక వైద్యాధికారులు పి రాంబాబు, అంబిక ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని ప్రతి ఇంటింటికి సందర్శించి వివిధ వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు



అందించారు. ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు మారుమూల గ్రామం కావడంతో ఆ గ్రామానికి రహదారి సౌకర్యం లేక ఒడిస్సా మీదుగా వెళ్లి గెడ్డలో ధోనెలో సిబ్బంది గేడ్డ దాటి అక్కడి నుంచి కాలినడకన ఆ గ్రామంలో చేరుకొని గిరిజనులకు వైద్య సేవలు అందించారు.